TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం జూన్ 27,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

డ్రగ్స్ యావత్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న సమస్య: మంత్రి సీతక్క



2

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం జూన్ 27,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## స్పీకర్‌గా మళ్ళీ ఓంబిర్లా



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

నూతన లోక్‌సభ స్పీకర్ ఎన్నిక బుధవారం కేవలం 12 నిమిషాల్లో పూర్తయింది. రాజస్థాన్‌లోని కోటా స్థానం నుంచి భాజపా తరఫున గెలిచిన ఓం బిర్లా మరోసారి స్పీకర్ అయ్యారు. ఈ పదవికి ఎన్నిక జరగడం 48 ఏళ్లలో ఇదే తొలిసారి. ఓం బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ్యులు మూజువాణి ఓటుతో మద్దతు పలకడంతో ఆయన విజయం సాధించారు. ప్రతిపక్షానికి ఉప సభాపతి పదవిని ఇవ్వడానికి ఎన్డీయే కూటమి సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఇండియా కూటమి తమ ఉమ్మడి అభ్యర్థిగా కేరళ ఎంపీ కొడికున్నిల్ సురేశ్‌ను బరిలోకి దింపింది. మాడభూషి అనంతశయనం అయ్యంగార్, గుర్దయాల్‌సింగ్ థిల్లాన్, బలరాం జాఖడ్, జీఎంసీ బాలయోగి తర్వాత రెండోసారి స్పీకర్ పదవి చేపట్టిన వ్యక్తిగా బిర్లా రికార్డు సృష్టించారు. తొలి విడతలో ఐదేళ్లు పూర్తిచేసి వరసగా రెండోసారి స్పీకర్ పదవి చేపట్టిన తొలివ్యక్తి బలరాం జాఖడ్ కాగా ఓంబిర్లా ఆ కోవలో రెండోవారు. తీర్మానాన్ని మిగతా 2పేజీలో

## సీఎం నివాసం వద్ద గురుకుల అభ్యర్థుల ఆందోళన

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**




గురుకులాల్లో (టీఆర్ఈఐఆర్‌బీ) బ్యాక్‌లాగ్ లేకుండా పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసం సమీపంలో మోకాళ్లపై రోడ్డు మీద కూర్చుని ఆందోళన చేపట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు పారదర్శకంగా నియామకాలను చేపట్టాలని, టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ తదితర పోస్టులకు సంబంధించి ఇప్పటికే నియామకాలు చేపట్టిందని, ఎంపికైన అభ్యర్థులు ఇతర పోస్టుల్లోనూ ఎంపికవ్వడంతో ఖాళీలు ఉన్నాయని, మిగిలిపోయే అవకాశం ఉన్న పోస్టులను తరువాత ఎఅభ్యర్థులతో నింపాలని డిమాండ్ చేశారు. 9,210 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు వారితో చర్చించారు. అనంతరం వారు సీఎం కార్యాలయ వర్గాలకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

**గాంధీభవన్ ముట్టడి...అభ్యర్థుల అరెస్టు**

సీఎం నివాసం వద్ద ఆందోళన ముగిసిన అనంతరం గురుకుల అభ్యర్థులు గాంధీభవన్ ముట్టడికి యత్నించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద సంఖ్యలో గాంధీభవన్ వద్దకు చేరుకొని న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీభవన్ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు వారిని అరెస్టు చేసి వివిధ పోలీసుస్టేషన్లకు తరలించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద సంఖ్యలో గాంధీభవన్ వద్దకు చేరుకొని న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీభవన్ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు వారిని అరెస్టు చేసి వివిధ పోలీసుస్టేషన్లకు తరలించారు. మిగతా 2పేజీలో

# తుప్పు పట్టబోతున్న కారు..

- హీరో టు జీరో గులాబీ చిరునామా..??
- ఆరు నెలల్లో అంతా రివర్స్..!!
- పార్లమెంట్ పోరులో కనీసం ఖాతా తెరవని వైనం..!!
- కెసిఆర్ కు మిగిలింది గుండు 'సున్నా'
- వచ్చే ఐదేళ్లు గడ్డు పరిస్థితి తప్పదా..??
- బెడిసికొట్టిన గులాబీ బాస్ వ్యూహాలు



**అక్షరవిజేత,వీపనగండ్ల:**

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే..ఊహించని ఫలితాలు వెలువడగా.. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో అంతకు మించిన అనూహ్య ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు ఉన్నప్పటికీ... పోటీ అంతా కాంగ్రెస్,బీజేపీ మధ్యే జరిగింది.మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఈసారి కనీసం ఖాతా కూడా తెరవకపోవటం గమనార్హం. ఒక్క ఆరు నెలల్లోనే.. టాప్ లో ఉన్న పార్టీ జీరోకు పడిపోవటం శోచనీయం. ఆరు నెలల క్రితం వరకు అధికార పార్టీ.. 88 అసెంబ్లీ సీట్లు, 9 ఎంపీ సీట్లతో రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఏకఛత్రాధిపత్యం. కట్ చేస్తే..ఇప్పుడు 39 అసెంబ్లీ స్థానాలతో ప్రతి పక్షానికి పరిమితం. అతితక్కువ ఓటింగ్ పర్సెంట్ తోనే ప్రతిపక్ష స్థానానికి వచ్చిందనుకుంటే.. ఈ లోక్ సభ ఎన్నికల్లో మొత్తానికి అడ్రస్సే గల్లంతయ్యింది.

**ఇది ఆరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి..??**

2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించగా.. అప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్ సభ ఎన్నికల్లో ప్రతిసారి గులాబీ పార్టీ నేతలు ప్రతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే.. ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థి కూడా లోక్ సభకు వెళ్లలేకపోతుండటం ఇదే మొదటిసారి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ ఇప్పుడు రాజకీయంగా పూర్తిగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. కేవలం ఆరు నెలల్లోనే బీఆర్ఎస్ పరిస్థితి మొత్తం తలకిందులైంది.తెలంగాణ రాష్ట్రం 2014లో ఆవిర్భవించగా.. ఆ ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 11 ఎంపీ సీట్లు గెలవగా..2019లో జరిగిన ఎన్నికల్లో 9 ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. ఈసారి మాత్రం ఒక్కటి కూడా గెలవకపోవటం శోచనీయం. 17 ఎంపీ స్థానాల్లో ఒక్క దాంట్లో కూడా కనీసం పోటీ. ఇవ్వకపోవటం గమనార్హం. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అడ్రస్ మొత్తం గల్లంతు అవుతుందంటూ ప్రత్యర్థి పార్టీల చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు నిజమవుతున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన మిగతా 2పేజీలో

# ప్రగతికి బాటలు వేయండి


## దక్షిణ ఆర్ఆర్ఆర్‌ను జాతీయ రహదారిగా ప్రకటించాలి

**హైదరాబాద్-కొత్తగూడెం మార్గాన్ని పూర్తిచేయండి**

**1,617 కిలోమీటర్ల రహదారులను ఉన్నతీకరించాలి**

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



తెలంగాణ రాష్ట్ర పురోగతికి, చుట్టుపక్కల రాష్ట్రాలతో మెరుగైన అనుసంధానతకు దోహదపడే వివిధ రహదారులను పూర్తిచేసి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని కోరారు. రాష్ట్రంలోని జాతీయ రహదారుల పనులు, సంబంధిత సమస్యలపై చర్చించేందుకు సీఎం బుధవారం దిల్లీలో కేంద్రమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఆర్ అండ్ బీ అధికారులు కూడా పాల్గొన్నారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు-కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని గడ్కరీకి సీఎం తెలిపారు. ఇందులో ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ. మాత్రమే పనులు ప్రారంభించారని, మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ.) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఆమనగల్లు-షాద్‌నగర్-సంగారెడ్డి వరకున్న 181.87 కి.మీ. మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. "హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్ 65) జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించే పనులు ఈ ఏడాది ఏప్రిల్‌లోగా పూర్తికావాల్సి ఉన్నా కాంట్రాక్టు సంస్థ ఆ పని చేయలేదు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రద్దీతో ప్రమాదాలు చోటుచేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. విపరీతమైన రద్దీ ఉన్నా.. తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్టు సంస్థ విస్తరణ పనులకు ముందుకు రావడంలేదు. ఈ వివాదాన్ని పరిష్కరించి త్వరగా విస్తరణ చేపట్టాలి.

**ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్**

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల (ఎన్‌హెచ్-167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారు. ఆ పనులు వెంటనే ప్రారంభించాలి. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్-తిరుపతి మధ్య 70 కి.మీ. దూరం తగ్గుతుంది. హైదరాబాద్-కల్వకుర్తి మధ్య ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని నాలుగు మిగతా 2పేజీలో

# తుప్పు పట్టబోతున్న కారు..??

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఇది ఆరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి..??

2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించగా.. అప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్ సభ ఎన్నికల్లో ప్రతిసారి గులాబీ పార్టీ నేతలు ప్రతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే.. ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థి కూడా లోక్ సభకు వెళ్లలేకపోతుండటం ఇదే మొదటిసారి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ ఇప్పుడు రాజకీయంగా పూర్తిగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. కేవలం ఆరు నెలల్లోనే బీఆర్ఎస్ పరిస్థితి మొత్తం తలకిందులైంది.తెలంగాణ రాష్ట్రం 2014లో ఆవిర్భవించగా.. ఆ ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 11 ఎంపీ సీట్లు గెలవగా..2019లో జరిగిన ఎన్నికల్లో 9 ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. ఈసారి మాత్రం ఒక్కటి కూడా గెలవకపోవటం శోచనీయం. 17 ఎంపీ స్థానాల్లో ఒక్క దాంట్లో కూడా కనీసం పోటీ. ఇవ్వకపోవటం గమనార్హం. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అడ్రస్ మొత్తం గల్లంతు అవుతుందంటూ ప్రత్యర్థి పార్టీల చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు నిజమవుతున్నట్టు కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన టిఆర్ఎస్ ను,బీఆర్ఎస్ గా మార్చుతూ.. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీగా ఎదిగి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతామంటూ...గులాబీ బాస్ కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో ప్రకటించారు. తెలంగాణలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలైన.. మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ లో కూడా పార్టీని విస్తరించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించారు. మహారాష్ట్రలో వరస సభలు పెట్టి పార్టీని నిలబెట్టేందుకు ప్రయత్నించారు.ఏపీలోనూ పార్టీ అధ్యక్షున్ని నియమించారు.ఈసారి ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి కచ్చితమైన మెజార్టీ రాదని..ఎన్డీఏ,ఇండియా కూటమిలకు ధీటుగా థర్డ్ ఫ్రంట్ వస్తుందని.. తమలాంటి ప్రాంతీయ పార్టీలే ప్రభుత్వాన్ని




ఏర్పాటు చేయటంలో కీలక పాత్ర పోషిస్తాయంటూ కేసీఆర్ పదే పదే చెప్పుకొచ్చారు.అయితే.. కేసీఆర్ చెప్పిన మాటలు,వ్యూహాలు పూర్తిగా బెడిసికొట్టాయి. ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించటం పక్కన పెడితే.. అసలు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవకపోవటం గమనార్హం. ప్రధాని అయ్యేందుకు అవకాశం వస్తే.. కచ్చితంగా ముందుండి దేశాన్ని నడిపిస్తానంటూ ఏకంగా పీఎం కుర్చీ మీదే కన్నేసిన కేసీఆర్..?? ఈసారి కనీసం లోక్ సభలో ప్రతినిధ్యం వహించేందుకు ఒక్క ఎంపీని కూడా గెలిపించుకోలేకపోవటం శోచనీయం. అయితే.. హీరోగా ఉన్న బీఆర్ఎస్ జీరోగా కావటానికి కారణాలపై ప్రస్తుతం సర్వత్రా చర్చ నడుస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకతతే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణమని అందరూ విశ్లేషించారు. అయితే..బీఆర్ఎస్ లో ఉన్న కీలక నేతలంతా కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవటం.. క్షేత్రస్థాయిలో గులాబీ బలగం ఢీలా పడిపోవటం,కార్యకర్తలంతా పార్టీ మారిన నేతల వెంటే నడవటం.. బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బగా మారుతది.గులాబీ బాస్ కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగినా ఏ మాత్రం లాభం కనిపించకపోవటం ఇప్పుడు పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారిన దుస్థితి ఏర్పడింది.

# ఓం బిర్లాయే సభాపతి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఉదయం సభ ప్రారంభమైన వెంటనే తొలిరెండు రోజుల్లో ప్రమాణం చేయలేకపోయిన సభ్యులు ప్రమాణం పూర్తిచేశాక.. సభాధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రారంభించారు. ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నితిన్ గడ్కరీ సహా పలువురు బలపరిచారు. వీరిలో కింజరాపు రామ్మోహన్‌నాయుడు (తెదేపా), లావు శ్రీకృష్ణదేవరాయలు (తెదేపా), వల్లభనేని బాలశౌరి (జనసేన) కూడా ఉన్నారు. ప్రతిపక్ష అభ్యర్థి సురేశ్ పేరును విపక్షాలు ప్రతిపాదించాయి. మహతాబ్ మూజువాణి ఓటింగ్ ద్వారా సభ్యుల అభిప్రాయం కోరి, అత్యధికమంది ఓంబిర్లాకు మద్దతు పలికినట్లు తేల్చారు. ప్రతిపక్ష సభ్యులెవ్వరూ లేచి డివిజన్ (ఓటింగ్) కోరకపోవడంతో ఓంబిర్లా పేరుపై తీర్మానాన్ని సభ ఆమోదించినట్లు ప్రకటించారు. స్పీకర్ స్థానంలో ఆశీనులు కావాల్సిందిగా ఓంబిర్లాను ఆయన ఆహ్వానించారు. ఓం బిర్లాను స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టడానికి ముందు రాహుల్‌గాంధీతో ప్రధాని మోదీ కరచాలనం

**మీ గెలుపు చరిత్రాత్మకం.. మీ చిరునవ్వుతో సభలో ఆనందం**

నూతన ఎంపీలకు ఓం బిర్లా స్ఫూర్తినిస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన సుమధుర చిరునవ్వు సభను ఆనందంగా ఉంచుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు స్పీకర్ కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. “గత రెండు దశాబ్దాల్లో స్పీకర్‌గా ఎన్నికైనవారు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడమో, పోటీచేసినా నెగ్గకపోవడమో జరిగేది. ఒకసారి స్పీకర్‌గా చేసి, ఎన్నిక ద్వారా మళ్లీ గెలిచి మీరు (బిర్లా) చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవి ఎంత కఠినమైందో మీకు బాగా తెలుసు. సభను సరైన దిశలో నడపడంలో స్పీకర్‌ది కీలక పాత్ర. లోక్‌సభ చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహించారు. స్పీకర్‌గా మీ పదవీకాలంలో అనేక కీలక, చరిత్రాత్మక బిల్లుల్ని సభ



ఆమోదించింది. గత ఐదేళ్లలో 97శాతం పనితీరు నమోదు చేసింది. పాతికేళ్లలోనే ఇది అత్యధికం కావడం విశేషం” అని ప్రశంసలు కురిపించారు.

జనవాణిని సభ ప్రతిబింబించాలన్న రాహుల్ గత ఐదేళ్లలో సభను ఓంబిర్లా నడిపించిన తీరును, కొత్త సభ్యులను ప్రోత్సహించడాన్ని ఎన్డీయే కూటమి సభ్యులు కొనియాడారు. మాట్లాడేందుకు తమకూ తగిన అవకాశాలు ఇవ్వాలని విపక్ష సభ్యులు కోరారు. బిల్లులను హడావుడిగా కాకుండా స్థాయీ సంఘాలకు పంపి లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే ఆమోదించాలని, తామరాకు మీద నీటిబొట్టులా స్పీకర్ వ్యవహరించాలని, నిష్పాక్షికంగా ఉండాలని కోరారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ– “ఈ సభ భారతదేశ జనవాణిని ప్రతిబింబించాలి. సభ సజావుగా నడపడంలో ప్రతిపక్షం మీకు పూర్తి సహకారం అందిస్తుంది. ప్రజావాణిని బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశమిస్తారని ఆశిస్తున్నా. విపక్షం గొంతు నొక్కడం ద్వారా సభను నడపడం అప్రజాస్వామికం అవుతుంది. మాకు మాట్లాడే అవకాశం ఇస్తారని విశ్వాసంతో ఉన్నాం” అని చెప్పారు. విపక్షాల తరఫున మాట్లాడినవారిలో అఖిలేశ్‌యాదవ్, టి.ఆర్.బాలు, సుదీప్ బంధోపాధ్యాయ్ తదితరులు ఉన్నారు. ఎంపీల మూకుమ్మడి సస్పెన్షన్ వంటివి పునరావృతం కాకూడదని వారు ఆకాంక్షించారు. చిన్న పార్టీలకూ అవకాశం ఇవ్వాలని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కోరారు. అందరి వాణి వినడమే ప్రజాస్వామ్య బలం చివరగా స్పీకర్ ప్రసంగించారు. అందరి వాణి వినడంలోనే భారత ప్రజాస్వామ్య బలం దాగి ఉందని అన్నారు. ఒక్క సభ్యుడున్న పార్టీకి కూడా తగిన సమయం లభించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. విమర్శలు ఉండవచ్చు గానీ ఆటంకాలు కల్పించడం సభా సంప్రదాయం కాదన్నారు. ఎవరికీ వ్యతిరేకంగా వ్యవహరించాలని తనకు ఉండదని, కొన్నిసార్లు పార్లమెంటు ప్రమాణాలను నిలబెట్టడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంటుందని చెప్పారు. సభకు ఈసారి అవాంతరాలు కలిగించకుండా ఉభయపక్షాలూ చూస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

అభినందించి న చంద్రబాబు

ఈనాడు డిజిటల్, అమరావతి: లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. పార్లమెంటరీ సంప్రదాయాల్ని నిలబెట్టి.. చిత్తశుద్ధి, విజ్ఞతతో సభను నడిపించడంలో ఆయన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

తోడ్కొని వెళ్లిన మోదీ, రాహుల్, రిజిజు

ప్రధాని మోదీ అధికారపక్షం నుంచి, ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విపక్ష స్థానాల నుంచి లేచి ఓంబిర్లా వద్దకు వచ్చి శు భాకాంక్షలు తెలిపారు. మోదీ, రాహుల్ కరచాలనం చేసుకున్నారు. తర్వాత వారిద్దరూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి ఓంబిర్లాను స్పీకర్ స్థానం వద్దకు తోడ్కొని వెళ్లారు. ప్రొటెం స్పీకర్ సభాధ్యక్ష స్థానం నుంచి లేచి ఆయన్ని కూర్చోబెట్టారు. మొత్తం వ్యవహారం 11.03 గంటలకు మొదలై 11.15కి ముగిసిపో యింది. తమకు చెప్పకుండా స్పీకర్ అభ్యర్థిని కాంగ్రెస్ ప్రకటించడాన్ని తప్పుబట్టిన తృణమూ ల్ కాంగ్రెస్.. ఓటింగ్

# డ్రగ్స్ యావత్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న సమస్య: మంత్రి సీతక్క

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ యావత్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న సమస్య అని మంత్రి సీతక్క అన్నారు. మాదక ద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని చెప్పారు. వాటికి అలవాటు పడితే సమాజంలో తలెత్తుకోలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ మాఫియా కోట్లు సంపాదిస్తోందని ధ్వజమెత్తారు. మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్న ఘటనల్లో డ్రగ్స్ లేదా గంజాయి కారణం అవుతోందని తెలిపారు. యవత పబ్ కల్చర్‌కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నిజం చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

అన్నింటికంటే మానవుడిగా పుట్టడం అదృష్టం. డ్రగ్స్ సైలెంట్ కిల్లర్‌లాంటివి. జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలలు కనాలి. వాటిని నిజం చేసుకోవాలి. కానీ, కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మూడు నెలల్లోనే రెండు సార్లు ముఖ్యమంత్రి దీనిపై సమీక్ష చేశారు. డ్రగ్స్ రవాణా, సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయ్యాం. – మంత్రి జూపల్లి

తెలంగాణలో డ్రగ్స్ కట్టడికి కృషి చేస్తున్న పోలీసులను అభినందించాలి. తరచూ వార్తల్లో యువత డిప్రెషన్ కారణంగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని వింటున్నాం. అలా జరగకుండా చూసుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉంది. చిన్న వయసులో ఆర్థికంగా స్థిరపడటం ముఖ్యం. మిథాలీరాజ్‌లా మంచి పేరును సంపాదించడం ముఖ్యం. డ్రగ్స్ వాడుతున్న వారు ఉంటే వారిని మార్చేందుకు ప్రయత్నించండి. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు గమనిస్తుండాలి. –తేజ సజ్జ, సినీనటుడు

నిత్యం మాదక ద్రవ్యాల వార్తలు చూస్తునే ఉన్నాం. డ్రగ్స్ ఆరోగ్యానికి ఎంత నష్టం కలిగిస్తుందో యువత గ్రహించాలి. తెలంగాణా పోలీసు శాఖ డ్రగ్స్ కట్టడికి తీవ్రంగా కృషి చేస్తోంది. డ్రగ్స్‌కు బానిసలైన వారిని కూడా మామూలు వ్యక్తులుగా మార్చేందుకు ప్రయత్నిస్తోంది. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అందరికీ అవగాహన ఉండాలి. తెలియని వారికి ఈ విషయాలను వివరించాలి. –

# ప్రగతికి బాటలు వేయండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



**ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్**

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్–సోమశిల–కరివెన–నంద్యాల (ఎన్‌హెచ్–167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారు. ఆ పనులు వెంటనే ప్రారంభించాలి. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్–తిరుపతి మధ్య 70 కి.మీ. దూరం తగ్గుతుంది. హైదరాబాద్– కల్వకుర్తి మధ్య ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలి. కల్వకుర్తి–కరివెన వరకు జాతీయ రహదారి నిర్మాణం పూర్తయ్యేలోపు హైదరాబాద్–కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్–శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కి.మీ. మార్గం అమ్రాబాద్ పులుల అభయారణ్యం పరిధిలో ఉంది. ఈ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలి.

**మంథనికి జాతీయ రహదారి ప్రకటించండి**

జగిత్యాల–పెద్దపల్లి–మంథని–కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి తగిన నిధులు మంజూరు చేయాలి. ఇది పూర్తయితే ఎన్‌హెచ్–565, ఎన్‌హెచ్–353సీ అనుసంధానమవుతాయి. ఇది తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుంది. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుంది.

**హైదరాబాద్–మన్నెగూడ రహదారి పనులు**

తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రలతో అనుసంధానించే హైదరాబాద్–మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163) పనులు వెంటనే ప్రారంభించాలి. దీనికి భూసేకరణ పూర్తిచేసి, టెండర్లు పిలిచినా ఎన్జీటీలో కేసు కారణంగా పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రిచెట్లను కేంద్ర పర్యావరణశాఖ నిబంధనల ప్రకారం వేరే చోటికి తరలించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించింది. భూసేకరణ పూర్తయిన ఈ దశలో ఎలైన్‌మెంట్ మార్చడం సాధ్యం కాదు. అందువల్ల సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి పనులు వెంటనే ప్రారంభించాలి.

సేతు బంధన్ పథకం కింద 2023–24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి.

జగిత్యాల–కాటారం (130 కి.మీ.), డిండి–నల్గొండ (100 కి.మీ.), భువనగిరి–చిట్యాల (44 కి.మీ.), చౌటుప్పల్–సంగారెడ్డి (182 కి.మీ.), మరికల్–రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి–మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ–బీదర్ (134 కి.మీ.), కరీంనగర్–పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్–రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి–దుద్దెడ (75 కి.మీ.), సారపాక–ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ–రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట–కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల–కోరుట్ల (65 కి.మీ.), భూత్పూర్–సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్–రాయపట్నం (60 కి.మీ.)... మొత్తం 1617 కి.మీ. మేర ఉన్న మార్గాలను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి” అని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో తాండ్ర వినోద్ రావు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపు.



అక్షర విజేత తల్లాడ :
తల్లాడ మండలం కల కోడిమ గ్రామంలో సంగీతం శ్రీనివాసరావు వారి కుమారుడు సాయిచంద్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న గంగాభవాని వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా పార్లమెంటు మరియు బీజేపీ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ కుమార్ పాల్గోని ప్రారంభించారు. ఈ సందర్బంగా బీజేపీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ జిల్లా నాయకులు తాండ్ర వినోద్ కుమార్ మాట్లాడుతూ తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వాటర్ ప్లాంట్ నూతనంగా నిర్మించడం చాలా సంతోషంగా ఉందాని, గ్రామంలో త్రాగునీటికి అవసరమైనా సమస్యను గుర్తించి ప్రజలకు మినరల్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకున్న సంగీతం శ్రీనివాస్ రావుని వారి కుమారుడు సాయి చంద్ ని అభినందించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా ప్రజలు,నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి పనిచేసారో అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది. అని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పని చేయాలని, ఎప్పుడు ఈ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏ సమస్యలు ఉన్న అందరూ కలవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు,బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు,జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా నాయకులు క్రిష్ణ రాథోడ్,సంగీతం సాయి చంద్,బాలాజీ నాయక్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాదె క్రిష్ణ రావు, బీజేపీ మండల నాయకులు రాయల రమేష్,యల్లాంకి సుధాకర్,శీలం పుల్లారెడ్డి, గురునాధం,చల్లా నరేష్,కలకుడిమ గ్రామ పెద్దలు దిరిసాల నరసింహారావు,వడ్డే రామారావు,మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు,గ్రామ నాయకులు తాటికొండ నాగాచారి ముదిగుండ్ల శ్రీనివాస్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో వర్షాల కోసం మహా శివునికి జలాభిషేకాలు



అక్షర విజేత గజ్వేల్ :
వర్షాలు సకాలంలో కురువాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో బుధవారం ప్రజ్ఞాపూర్ లోని పార్థివేశ్వర స్వామి దేవాలయంలో మహాశివునికి పంచామృత అభిషేకాలు, జలాభిషేకాలు ఘనంగా నిర్వహించి ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తు మహాశివుణ్ణి వేడుకున్నారు.
ఈ సందర్బంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిస్తేనే పాడిపంటలు బాగా పడుతాయని. తద్వారా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా ఆస్థవ్యస్తంగా మారుతుందన్నాడు. అందుకే వర్షాలు కురిషి రైతు చల్లగా ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు తుమ్మ శ్రీనివాస్, అంరాది రమేష్, మెతుకు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత






అక్షర విజేత సిద్దిపేట
మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పిలుపునివ్వడం జరిగింది. మారకద్రవ్యాల నివారణ దినోత్సవం కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే మరియు కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. తదనంతరం సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ అనురాధ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ కళాబృందం, మరియు తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం డ్రగ్స్ గురించి దాని వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి పాటల ద్వారా , విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ మూర్తి, డిడబ్ల్యుఓ శారద, ఇన్స్పెక్టర్లు లక్ష్మీబాబు, విద్యాసాగర్, ఉపేందర్, రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, రాజేష్, పూర్ణ చందర్, ప్రసాద్,కమిషనర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలల స్కూళ్ల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చేర్యాల, కొమురవెల్లి మండలాలలో ఎబివిపి పాఠశాలల బంద్ విజయవంతం... ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య




అక్షర విజేత కొమురవెల్లి:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేర్యాల, కొమురవెల్లి మండలాల పాఠశాలల బంద్ బుధవారం రోజున విజయవంతంగా ముగిసింది. ఈ క్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య మాట్లాడుతూ చేర్యాల్, కొమురవెల్లి మండలాల పలు ప్రైవేటు విద్యారంగ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది అని పలు ప్రభుత్వ పాఠశాలలు బైకాట్ చేయడం జరిగింది అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల మొండి వైఖరి చూపిస్తుందని వెంటనే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను అందజేయాలని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత.



### డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం

### డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాంలి

### ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి,

అక్షర విజేత గజ్వేల్ :
మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు బుధవారం మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి, ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్, తహసీల్దార్ శ్రవణ్, గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మారెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం.




అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం జూన్ 26 తేదీన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల చల్మెడ గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులు రాలి నిర్మించారు. ఈ ర్యాలీ సందర్భంగా మరక ద్రవ్యాలు డ్రగ్స్ ఆల్కాలు తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం దగ్గర మానవహారానికి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఏ ఏ పీసీ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

# గద్వాల ప్రజలకు ముఖ్య గమనిక !

అక్షర విజేత గద్వాల

ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు మూడు రోజుల పాటు అన్ని రకాల వైద్య సేవలు బంద్ అని ప్రకటించడం పట్ల ఎవరూ భయ పడవద్దు. ఎందుకంటే ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. అక్కడ ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు పొందవచ్చు.ఇంత వరకు పేద ప్రజల రక్తం పీల్చిన ఈ నర రూప రాక్షసులు రక రకాల పరీక్షలతో, అధిక ఫీజులు వసూలు చేస్తూ.. నార్మల్గా అయ్యే కాన్పును ఆపరేషన్ తో చేస్తూ.. మందులు అవసరం లేకున్నా ఇష్టం వచ్చినట్లు వేల రూపాయల మందులు తమ ఆసుపత్రి లో ఏర్పాటు చేసుకున్న మెడికల్ లో నే కొనాలని సూచిస్తూ లక్షలు దండుకుంటున్నారు. కొత్తగా వచ్చిన డాక్టర్లు కూడా ఎలాంటి శస్త్ర చికిత్స అనుభవం లేకున్నా ఆపరేషన్లు చేస్తూ పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా ఉన్నతాధికారులు కానీ, రాజకీయ నాయకులు కానీ పట్టించుకోకుండా వారికే వత్తాసు పలుకుతున్నారు.

ప్రజల డబ్బులతో జీతాలు తీసుకొంటున్న అధికారులు, ప్రజల ఓట్లతో పదవులు అనుభవిస్తున్న రాజకీయ నాయకులు మౌనం వీడి, చోద్యం చూడకుండా ఇష్టా రాజ్యంగా నడుపుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యుల పట్ల కఠిన చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని గద్వాల ప్రజల

# మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి

## గంజాయి లాంటి మత్తుపదర్థాలకు దూరంగా ఉండండి.



అక్షరవిజేత మహబూబాబాద్

అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ,మానవహారంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం,ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.డ్రగ్స్,గంజాయి విక్రేతలు,సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు.మాదకద్రవ్యాల వాడకంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.డ్రగ్స్,గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబటిన వారిని అదుపులోకి తీసుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం రిహాబిటేషన్ సెంటర్స్ కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చెసే ప్రయత్నంలో పోలీస్ ముందడుగు వేస్తుందాన్నారు.యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు.తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి,గుట్కాలాంటి మత్తుపదార్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు,డీసీఆర్ బి వర్టికల్స్ డిఎస్పీ మోహన్,ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్,విజయ ప్రతాప్ సీఐలు,ఎస్ఐలు పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందుకున్న మెరుగు పెద్దయ్య

అక్షరవిజేత, దేవరకొండ టౌన్




నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మెరుగు పెద్దయ్య యాదవ్ గత 30 సంవత్సరాలుగా ఆర్.ఎం.పి గా ఉండి పేద ప్రజలకు వైద్య సేవలు, బాలల హక్కుల పై పోరాటం మరియు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడిగా జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేసినందుకుగాను గుర్తించి అనేక రకమైన సామాజిక సేవలు చేసినందుగాను గుర్తించి జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద అందుకున్నారు. అవార్డును సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టెడ్ కమిటీ మెంబెర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు .బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని తెలిపారు.

# గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల లేక ప్రైవేట్ ఆస్పత్రి ఓనర్లు:ఇబ్బంది పడుతున్న ప్రజలు



అక్షర విజేత గద్వాల జూన్ 26/గద్వాల పట్టణంలో కొంతమంది డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తూ ప్రభుత్వ వేతనం తీసుకుంటూ నిరుపేదలకు మెరుగైన వైద్యం చేయకుండా గా డాక్టర్ల దృష్టి మొత్తం వాళ్లు స్వంతంగా నిర్మించుకున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై ఎక్కువగా మక్కువను చూపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.గతంలో గద్వాల గౌరవనీయులు ఎమ్మెల్యే ప్రజల తరుపున ప్రభుత్వ హాస్పత్రిని చాలా సార్లు తానికిచేసి అక్కడున్న డాక్టర్లను ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన కూడా డాక్టర్లు మాత్రం మారడం లేదు. నిండు గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రికి కి వస్తే అక్కడ గర్భిణిని మరియు గర్భిణీ యొక్క బంధువులను భయభ్రాంతులకు గురిచేసి ప్రభుత్వ ఆసుపత్రి లో సౌకర్యాలు లేవని చెప్పి ఇక్కడ ఉంటే తల్లికి బిడ్డకి చాలా ప్రమాదకరం అని భయపెట్టి వారి స్వంత ప్రైవేట్ ఆస్పత్రిలో చేరితే తల్లిని బిడ్డను కపడతమని చెప్పి ప్రైవేట్ హాస్పిటల్స్ కు తరలిస్తున్నారు.గద్వాలలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఉన్న ఏ ఒక్క డాక్టర్లు కూడా రోగిని కర్నూల్ కు వెళ్ళండి అని చెప్పని డాక్టర్లు మన గద్వాలలో ఒక్కరైనా ఉన్నారా...?ప్రతి రోజు గద్వాల నుండి కర్నూల్ కు మరియు హైదారాబాద్ కు వెళ్తున్న రోగుల సంఖ్య వందలలో పెరుగుతోంది...ఇక్కడున్న వైద్యులు దగ్గు,జలుబు,సీజనల్ వ్యాధులకు తప్ప ఏమిటికి పనికిరారు.మన ప్రాంతంలో ఎన్నో ప్రైవేట్ డైయోగానిస్ట్ స్కానింగ్ సెంటర్లలో ధరలు అధికంగా ఉన్నా మిమ్మల్ని ప్రశ్నించరాదు...? ప్రశ్నిస్తే కేసులు పెడతాం హాస్పిటల్స్ బందు చేస్తాం అని నిరుపేద ప్రజలకు బ్లాక్ మెయిల్ చేస్తున్న గద్వాల డాక్టర్లు..ఒక రోగి బంధువు తన తల్లికి ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నప్పుడు ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో ఒక డాక్టర్ ఆ రోగి పట్ల నిర్లక్ష్యం వహించినప్పుడు ఆ కొడుకు నా తల్లికి ఏమౌతుందో అని ఆవేదనలో డాక్టర్ ను ప్రశ్నిస్తే తప్పా..గౌరవనీయులు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి మీకు శతకోటి వందనాలు గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో పని చేస్తున్న వీళ్ళు ప్రభుత్వ డాక్టర్ల..? లేక ప్రైవేట్ హాస్పిటల్ లో డాక్టర్ల ఓనర్ల మీరే తేల్చాలి కలెక్టర్..

# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

## యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి.. సిఐ ధనుంజయ.




అక్షర విజేత, కొండమల్లేపల్లి.

ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీఐ ధనుంజయ, ఎస్సై రామ్మూర్తి కొండమల్లేపల్లి మాట్లాడుతుయువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, సమాచారం తెలపాలని కోరారు. వారిపై %చీణూూ% చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# అంకన్నగూడెం బాలికల స్కూల్ ను సందర్శించిన చిర్రి. బాలరాజు

అక్షర విజేత జిలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో అంకన్నగూడెం %+ఒె% ఆశ్రమం స్కూల్ (గర్ల్స్) ను సందర్శించిన పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారు.. విద్యార్థులను నేరుగా కలిసి చదువు, ఆహారం, బాత్రూమ్ సదుపాయాలు, భద్రత అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్య ఉంటే నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం వచ్చి తెలుపమని స్కూల్ ప్రిన్సిపాల్ గారికి తెలిపారు...

# కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలి - సరితమ్మ

- అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం ర్యాలీలో పాల్గొన్న....
- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...
- జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్...
- జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు...



అక్షర విజేత గద్వాల్ 26/

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి డ్రగ్స్ వ్యతిరేకంగా జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరితమ్మ.. జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్... జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు... చేతులమీదుగా ర్యాలీ ప్రారంభించారు.... అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరోగమనంలో పయనిస్తోందని అర్థం.అలాంటి చోట సామాజిక, మానసిక,శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని. అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాల్సిన భాధ్యత ప్రతి ఒకరిపై ఉందని పిలుపునిచ్చారు...మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడు దుష్ఫలితాలు గురించి, అక్రమ రవాణాను అరికట్టడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు....

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారుల, విద్యార్థులు పాల్గొన్నారు....

# నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల 26/ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు కె.టి దొడ్డి మండల కేంద్రము చెందిన రైతు యొక్క వీరేష్ నూతన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లిమరియు ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి, చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి తాళం ను అందజేశారు.??ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ విజయ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు , మాజీ ఆలయం కమిటీ చైర్మన్ సతీష్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు, రిజ్వాన్, నవీన్ రెడ్డి, రంజిత్, మౌలాలి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతం పంచాయితీ ని అకస్మిత తనిఖీ నిర్వహించిన చిర్రి బాలరాజు.



అక్షర విజేత జీలుగుమిల్లి.

నేడు జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామ సచివాలయాన్ని పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం పాల్గొనడం జరిగింది.పంచాయతీ లో గల సమస్య పై అధికారులను వివరణ కోరడం జరిగింది .. అన్ని డిపార్ట్మెంట్లో సరైన పత్రాలు లేకపోవడం, రిజిస్టర్ పాటించకపోవడం, సెక్రటరీ, సర్పంచ్ సంబందించిన అధికారులకు నిర్లక్ష్యంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.. గత ప్రభుత్వం వల్ల పడ్డ ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ లో ఎటువంటి సమస్య ఉన్న సంబంధిత అధికారులు నేరుగా ఎమ్మెల్యే గారికి తెలియజేయగలరని తెలిపారు...

విజేత
గురువారం జూన్ 27,2024




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# విద్యార్థులు మారక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దు.

### విద్యార్థి దశ చాలా గొప్పది
### సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ విద్యార్థులకు సూచన.




అక్షర విజేత. రామయంపేట

మెదక్ జిల్లా రామయంపేట మండలం యువత మత్తుమందుకు బానిసలు కాకుండా, ఒక లక్ష్యంతో ముందుకు సాగితే అనుకున్నది సాధించవచ్చు అని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ సూచించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. గంజాయి డ్రగ్స్ సేకరించండి ద్వారా కలిగే అనర్థాలను వివరిస్తూ పురవీధుల గుండా ర్యాలీ కొనసాగింది. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తుమందు సేవించడం ద్వారా జరిగే అనర్థాలను అధికారులు వివరించారు. దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై రంజిత్, ఎక్సైజ్ సీఐ రాణి, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీ ప్రకారం 500కే గ్యాస్ సిలిండర్ అందించాలి

### మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి



అక్షరవిజేత, ముస్తాబాద్

ముస్తాబాద్ మండలం టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వంటగ్యాస్ సిలిండర్ ను వినియోగదారులందరికీ 500 రూపాయలకే అందించాలని, ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో ఉన్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో దాదాపు 18,000 పై చిలుకు మంది వినియోగదారులుంటే దాదాపు 7000 మందికి మాత్రమే ఈ 500 రూపాయల పథకం వర్తిస్తుందని మిగతా 11,000 మందికి ఇప్పటివరకు పథకం వర్తించడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రానున్న మాసం రోజుల్లో వినియోగదారులందరికీ ఈ పథకం వర్తింపచేయాలని, లేనిపక్షంలో మహిళా సోదరీమణులతో పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కంచం నర్సింలు, కోడె శ్రీనివాస్, పల్లె సత్యం గౌడ్, సుంచు గణేష్, వంగూరి దిలీప్, రాజు మహిళా వినియోగదారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

### యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి.. సిఐ వెంకటేశ్వర్లు

అక్షర విజేత, మహేశ్వరం




మహేశ్వరం మండల కేంద్రం అంబేద్కర్ స్టాచ్ వద్ద ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీసు వారి ఆధ్వర్యంలో పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రవీందర్ , ఎస్సై వెంకట్ రెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనంజయ్, మాట్లాడుతుయువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్చిన్న, భిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, సమాచారం తెలపాలని కోరారు. వారిపై చట్టా ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ , శ్రీ శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, రాజు నాయక్, సయ్యద్ అలీ, కర్రోళ్ల రాజేష్ దుడ్డు కృష్ణ, రవి,పి దేవేందర్, కటికల మహేందర్, దేవేందర్ నాయక్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత రాష్ట్రమే మనందరి లక్ష్యం. తల్లాడ ఎస్ఐ బి.కొండలరావు.




అక్షర విజేత తల్లాడ:

మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్తు నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశం మేరకు తల్లాడ ఎస్సై బి.కొండలరావు ఆధ్వర్యంలో బుధవారం రెడ్డిగూడెం క్రీస్తు కాలేజీ నుంచి తల్లాడ ప్రభుత్వ పాఠశాల వరకు 2కే రన్,ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లాడ రింగ్ సెంటర్లో స్టూడెంట్స్ తో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.కొండలరావు మాట్లాడుతూ యువత మేలుకొని మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యువత యొక్క భవిష్యత్తును మెరుగుపరచు కోవాలన్నారు.. మత్తు అనే మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ జీవితాన్నే నాశనం చేయడంతో పాటు భవిష్యత్తు లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని విజ్ఞప్తి చేశారు. మాదగద్రవ్యాల వినియోగం అన్నిటికంటే భయంకరమైన వ్యాధిని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనేదే ఇప్పటి కార్యచరణ చట్టం చేసి అమలు చేస్తుందని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనార్థాలను వివిధ శాఖ సమన్వయంతో పోలీసు శాఖ ప్రజల అవగాహన కల్పిస్తుందని, గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 87126 71111 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారాన్ని ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవికుమార్,ఎండిఓ చంద్రమౌళి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి,యువజన కాంగ్రెస్ నాయకుడు ఎర్రి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్, బిల్లుపాడు కాంగ్రెస్ నాయకులు సామినేని రామప్పరావు,షేక్ జమాల్, రవీంద్ర, పోలీస్ సిబ్బంది, తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ, పాత్రికేయులు, విద్యార్థి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మండలంలో ఏబీవీపీ పాఠశాలల బంద్ విజయవంతం

అక్షర విజేత,చొప్పదండి:




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చొప్పదండి మండలంలో పాఠశాలల బంద్ బుధవారం రోజున విజయవంతంగా ముగిసింది ప్రైవేటు విద్యా రంగ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయడం పలు ప్రభుత్వ పాఠశాలలో బైకాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి రాజు భీమనాతిని వరుణ్ కుమార్ శ్రీను అజయ్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# డ్వాక్రా మహిళలకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణలో అవగాహన సదస్సు

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్



అక్షర విజేత మహేశ్వరం

నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్, నాగారం గ్రామంలో అవగాహన సదస్సు

మహేశ్వరం మండలం నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం రెండవ అంతస్తులు నిర్వహిస్తున్నటువంటి నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా 9 వ రోజు తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ మేనేజర్ సుభాష్,ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వయం సహాక సంఘాల మహిళలకు లోను ఎలా తీసుకోవాలి ఇలా కట్టుకోవాలి వారు వ్యాపారం నిమిత్తము వడ్డీ ఎలా ఉంటుందని బ్యాంకు లావాదేవీల గురించి వ్యాపార లోన్ల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళలు అడిగిన ప్రశ్నలకు వారు సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నాగేష్ గారు సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబితా, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు

# మేడిపల్లి సత్యమును పరామర్శించిన చొప్పదండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత,చొప్పదండి:

చెప్పండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని ఆ విషయం తెలిసిన రోజు నుంచి ఆ బాగా జీర్ణించుకోలేకపోతున్న చొప్పదండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున హైదరాబాదులోని మేడిపల్లి సత్యం ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు సంబోజీ సునీల్ మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ గుమ్లాపూర్ మాజీ సర్పంచ్ మండల లక్ష్మీనరసమ్మ లక్ష్మయ్య సంబయపల్లె మాజీ సర్పంచ్ రామకృష్ణ లింగంపల్లి దేవదాస్ కొత్తపల్లి నవీన్ కర్ణాకర్ వేల్పుల నరసయ్య లింగంపల్లి మల్లేశం తదితరులు పరామర్శించారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 27,2024
హైదరాబాద్

## ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంధు పిలుపుమేరకు పెద్ద శంకరంపేట మండలంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ బాధ్యులు దినేష్ మాట్లాడుతూ స్కూలు ప్రారంభమై 15 రోజులైనా పుస్తకాలు పంపిణీ చేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని మండిపడ్డారు.రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో అక్రమ పిజులను అరికట్టి నియంత్రణ కు చట్టం తీసుకురావాలని పాఠశాల విద్యలో నెలకొన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా ఈరోజు పెద్ద శంకరంపేటలో ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అనిల్ , రామ్, లక్ష్మణ్, బుడల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత : ఎస్సై మధుబాబు.

## కళాశాల విద్యార్థులతో ర్యాలీ.



అక్షర విజేత.బోనకల్ : మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించి, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు మరియు అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ. మాట్లాడుతూ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, చెడు అలవాట్లు ప్రబలకుండా చిన్న వయసులోని కట్టడి చేసి క్రమశిక్షణతో పెంచాలని సూచించారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ, కళాశాల అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ, కళాశాల అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: ఎస్పి డివి శ్రీనివాసరావు ఐపీఎస్





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
మిషన్ పరివర్తన అనే పేరుతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం పురస్కారించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా జడ్జ్ ఎంవి రమేష్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమం లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ యువరాజ్ సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు పాటు ఎస్పీ కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు తల్లిదండ్రులు జిల్లా ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిచ్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామ కృషి చేస్తుందని తెలియజేశారు జిల్లాలో 2024 సంవత్సరంలో ఇప్పటివరకు 24 కేసులలో 12 కిలోల738 గ్రాముల గంజాయి మరియు 14 గంజాయి మొక్కలను పట్టుకొని వీటిలో 40 మంది పైన కేసు చేయడం జరిగింది జిల్లాలో ఎవరైనా గంజాయి మరియు నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నట్లయితే పోలీసువారికి వారి వివరాలను 8712670505 తెలియజేయాలని తెలిపారు అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు విద్యార్థులు అందరితో కలిసి గంజాయి ని రూపుమాపటానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమ తదనంతరం జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయం నుంచి కేబీ చౌక్ అంబేద్కర్ చౌక్ గుండా ర్యాలీ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమాలలో జిల్లా ఉన్నత అధికారులు,యువకులు, విద్యార్థులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది

# రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం అయిన దానికి జనరల్ బీమా వర్తిస్తుంది.

**మూడు నెలల్లో పూర్తి పేమెంట్ వస్తుంది.**

**నిజామాబాద్ జనరల్ ఇన్సూరెన్స్ సర్వేయర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.**

**యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ పాలసీ నుండి కారుకు డబ్బులు వస్తాయి.**

**నిజామాబాద్ హెడ్ ఆఫీస్ జనరల్ ఇన్సూరెన్స్ సర్వేయర్ ప్రసాద్ రెడ్డి వెల్లడి.**



అక్షర విజేత. రామయంపేట
ఈనెల 23వ తేదీ ఆదివారం రోజున మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో పకీర్ సాబుల గుట్ట వద్ద జరిగిన స్కార్పియో ప్రమాదవశత్తు కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. అందుకు సంబంధించిన అన్ని కాగితాలు తీసుకొని నిజామాబాద్ హెడ్ ఆఫీస్ కు రావాలని ప్రసాద్ రెడ్డి కారు యజమాని ఝాన్సీ లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెగల్ల రామకృష్ణయ్య కారుకు సంబంధించిన అన్ని రకాల కాయితాలు తీసుకొని రావాలని చెప్పారు. ఇన్సూరెన్స్ కోసం కాగితాలు అప్పగించగానే తాము కారు చూసి ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు రామకృష్ణయ్య కాగితాలను వారం రోజుల్లో పల నిజామాబాద్ హెడ్ ఆఫీస్ కు తీసుకువచ్చి ఇస్తానని తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో త్వరలో మాల మహానాడు మండల కమిటీల నియామకం



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం జిల్లాలో త్వరలో అన్ని మండలాలలో మహానాడు మండల కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు. ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్. గుంతేటి వీరభద్రం చెప్పారు. బుధవారం నేలకొండపల్లిలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి దాసరి స్వామినాథం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ మాల సోదరులు ఏ పార్టీలో ఉన్నా మాలలకు అన్యాయం జరిగిందంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. మన జాతికి ముందున్న సమస్య ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణ మాదిగ నరేంద్ర మోడీతో కలిసి వర్గీకరణ కోసం కృషి చేస్తున్నారని నరేంద్ర మోడీ కూడా చేస్తానని చెప్పారని అందుకు నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత మాల సోదరులందరికీ ఉందని వీరభద్రం చెప్పారు. జిల్లా కమిటీని వేయడం జరిగిందని. రెండు రోజుల క్రితం ఖమ్మం పట్టణ కమిటీని కూడా నియమించామని. త్వరలో అన్ని మండలాలు తిరిగి మాలలను ఐక్యం చేసి మండల కమిటీలు వేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని. తెలంగాణ రాష్ట్రంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ లో మాదిగలే రెండు రకాలుగా రుణాలు తీసుకుంటున్నారని ఒకటి లీడ్ క్యాప్ ద్వారా. మరియు ఎస్సీ కార్పొరేషన్ లో రుణాలను తీసుకుంటూ వారు అభివృద్ధి చెందుతున్నారని. ఎస్సీ కార్పొరేషన్ లో కూడా మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఉదాహరణకు 100 మందికి ఎస్సి వారికి లోన్లు ఇస్తే అందులో 70 శాతం మంది మాదిగలే వినియోగించుకుంటున్నారని మిగిలిన 30 శాతం కూడా( లీడ్ క్యాప్) తోళ్ల పరిశ్రమల పేరుతో రుణాలు పొందుతున్నారని వీరభద్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం మాలలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి 100 కోట్ల నిధులను కేటాయించాలని వీరభద్రం కోరారు. రాష్ట్రంలో దేశంలో దళితులపై దళిత మహిళలపై హత్య అత్యాచారాలు పెరిగిపోయాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. కొన్ని పోలీస్ స్టేషన్లో కూడా మాల సోదరులు ఎస్సీ యాక్ట్ పెడితే వాటిని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోవడంలేదని అలా ముందు జరిగితే ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు కొట్టే సుధాకర్. గుమ్మడి కనకరాజు. ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామా ప్రభాకర్. జిల్లా నాయకుడు దాసరి శ్రీనివాస్. నేలకొండపల్లి మండలం మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం. మాజీ అధ్యక్షుడు బైరం సుందర్రావు. చిరంజీవితదితరులు పాల్గొన్నారు.






## మేడిపల్లి సత్యమును పరామర్శించిన చొప్పదండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత,చొప్పదండి:
చెప్పండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని ఆ విషయం తెలిసిన రోజు నుంచి ఆ బాగా జీర్ణించుకోలేకపోతున్న చొప్పదండి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున హైదరాబాదులోని మేడిపల్లి సత్యం ఇంటికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు సంబోజీ సునీల్ మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ గుమ్లాపూర్ మాజీ సర్పంచ్ మండల లక్ష్మీనరసమ్మ లక్ష్మయ్య సంబయపల్లె మాజీ సర్పంచ్ రామకృష్ణ లింగంపల్లి దేవదాస్ కొత్తపల్లి నవీన్ కర్ణాకర్ వేల్పుల నరసయ్య లింగంపల్లి మల్లేశం తదితరులు పరామర్శించారు

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కొరుతూ బుధవారం మొగడ్ధగడ్ గ్రామంలో రైతులు మహిళలు ప్రాణహిత నది జలాలతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. జూన్ 4వ వారం గడుస్తున్న వర్షాలు లేక పంట సాగు కష్టంగా మారిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి డీఎస్పీ








అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
మాదక ధ్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్అన్నారు. స్థానిక కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వివేకానంద కళాశాల విద్యార్థులకు బుధవారం మాదకధ్రవ్యాలపై అవగాహనసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థలకు అలవాటు పడిన జీవితం సర్వ నాశనం అవుతుందన్నారు. టౌన్ సీఐ శంకరయ్య, ఎస్సై అంజన్న, మహేందర్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### సిఐ కొండమల్లేపల్లి ధనుంజయ

### ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ కొండ మల్లేపల్లి ధనుంజయ ,ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి , ఎస్ఐ రామ్మూర్తి సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు,కోట్ల జగదీష్, మాడుగుల యాదగిరి, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత రూరల్ సిఐ శ్రీను

### డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



అక్షర విజేత నంగునూర్ :-
మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు నేడు మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఆధ్వర్యంలో నంగునూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్,గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా సీఐ శీను, మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాలపాఠశాలయాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశంఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల లో పిల్లలకు స్కూల్ బ్యాగులు అందచేత



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉదారం మాన్విత జ్ఞాపకార్థం ఆమె తండ్రి తండ్రి అయిన ఉదరం శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు గల స్కూల్ బ్యాగులు విద్యార్థిని విద్యార్థులకు అందించారు తనకూతురు జ్ఞాపకార్థం గత మూడు సంవత్సరాలుగా చదువుకున్నపాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నారుఈ కార్యక్రమంలో ముత్యాల తిరుపతి రెడ్డి ఇజ్జగిరి శ్రీనివాస్ , బిసవేని రాజశేఖర్ గౌడ్, మెండే కొమ్రయ్య రామడుగు ప్రశాంత్, మండల శ్రీనివాస్ , చామనపల్లి సన్నీ రామడుగు ప్రవీణసంకరి తిరుపతిప్రధానోపాధ్యాయులు వీరేశము సదానందం ప్రణీత లుపాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజానికై పాటుపడుదాం.

### సిఐ మధు, ఎస్ఐ సంధ్య



అక్షరవిజేత, మధిర
షేర్ చేయూత మత్తు పదార్దాల బానిసల పునరావాస కేంద్రంలో బుధవారం ఉదయం 11.00గంటలకు అంతర్జాతీయ మాదక ద్రవ్యలా నిర్మూలనా మరియు అక్రమ రావాహణ నిరోధం పై అవగాహనా కార్యక్రమం షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు మాట్లాడుతూ మత్తుగా గమ్మత్తుగా ఉండే ఏ విషయం అయిన గాని జీవితాన్ని నాశనం చేస్తుందిని మరియు బాల్యంలో శిక్షణగా పెరిగి జీవితాన్ని మలుచుకుంటే ఒక వయస్సు వచ్చిన తర్వాత తన జీవితాన్ని, కుటుంబాన్ని, తల్లిదండ్రులను మంచిగా చూసుకోవడానికి అవకాశం ఉంది అన్నారు.పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సంధ్య మాట్లాడుతూ మత్తు పదార్దాలకు బానిసలైతే జరిగే చెడులు ముఖ్యంగా కుటుంబాలు విచ్చిన్నం, ఆర్థికంగా కోల్పోవడం, సమాజంలో చిన్నచూపు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారని తెలిపారు. విశిష్ట అతిధి దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల మెడికల్ ఆఫీసర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ వ్యసనాలకు బానిస కాకుండా మందు మాని వెళ్లిన తర్వాత అదే పట్టుదలతో ఉండి సమాజంలో గౌరవం నింపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రములో ఎక్సజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ ప్రాణహిత్ రెడ్డి, లంకా కొండయ్య,నిస్సిహారాణి, వెంకట్, మాధవరపు నాగేశ్వరావు ఆఫీస్ సిబ్బంది మరియు బాధిత కుటుంబాలు వారు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ, మానవహారంనిర్వహించడం జరిగింది. పెట్రోల్ పంపు కూడలిలో విద్యార్థులచే మానవహారం ఏర్పరిచి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు, పిడి ఇందిరా సుధారాణి, కిషన్ లతో పాటు కాగజ్ నగర్ టౌన్ సీఐ శంకరయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో ప్రైవేట్ పనులు వెంచర్ లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా




అక్షర విజేత కొండపాక
గ్రామపంచాయతీ నిర్వహణ కోసం ప్రభుత్వం ట్రాక్టర్ ను, నీటి టాంకర్ ను ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీలో ఏ అవసరమున్న ట్యాంకర్ ను ఉపయోగించాలి కానీ కొండపాక గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ నీటి ట్యాంకర్ తో గ్రామపంచాయతీ సిబ్బందితో సహా కొండపాక శివారులోని ఓ వెంచర్ కు నీటి సరఫరా చేస్తూ పనులు నిర్వహిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కొండపాక శివారులోని రాజీవ్ రహదారికి సమీపంలో ప్రైవేట్ వ్యక్తులు వెంచర్ చేస్తున్నారు. అందులో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించుకుంటూ పనులు నిర్వహిస్తున్నారు. నిర్వహణ చూడాల్సిన అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ నిర్వహణ దుర్వినియోగం అవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
గురువారం జూన్ 27,2024
హైదరాబాద్

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత వెంకు గారి రాజిరెడ్డి



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సుతారి స్వామి ( 50 ) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన స్వామి మరణ వార్త తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు వెంకు గారి రాజిరెడ్డి మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శ్రీనివాస్, హనుమన్ల కింది స్వామి, నాగయ్య తదితరులు ఉన్నారు.

## జిజిహెచ్ లో నర్సింగ్ బ్యాచ్ కి బ్యాడ్జింగ్ అందజేత





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ లో బుధవారం మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ తెలంగాణా 2024 నర్సింగ్ బ్యాచ్ కి బ్యాడ్జింగ్ లను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది ఒక ప్రక్క కాంట్రాక్ట్ లో పని చేస్తూనే మరో ప్రక్క చదువుతూ, ఎంతో కష్టపడి మీరు సాధించుకున్న మీ ఉద్యోగానికి సరియైన సార్ధకత చేకూరాలంటే, మీరు మీ విధులను సక్రమంగా నిర్వహించాలని, రోగులతో సరియైన సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ వినయశీలురై భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించాలని సూచించారు. నర్సింగ్ వృత్తి చాలా బాధ్యతాయుతమైనదని, మానవతా విలువలతో కూడుకున్నదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిజిహెచ్ లోని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులలో 98 శాతం మంది ఉత్తీర్ణత సాధించి రెగ్యులర్ అవడం గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం ప్రతి ఒక్క నర్సింగ్ అధికారికి, వారి వృత్తికి చిహ్నామైన బ్యాడ్జిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ (నర్సింగ్ గ్రేడ్-%×%), లలిత అండ్ చంద్రకళ (నర్సింగ్ గ్రేడ్-%××%), ఎం.ఎస్.వి.ఎల్ పార్వతి, శివ పారిజాతం, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమలాపురం స్వామి వారి హుండీ లెక్కింపు

అక్షర విజేత ఎర్రుపాలెం:



ఎర్రుపాలెం మండలంలోని చిన్న తిరుపతి గా పేరు ప్రఖ్యాతులు గడించిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో భక్తుల సమర్పించిన హుండీ కానుకలను బుధవారం కార్య నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో లెక్కించినట్లు తెలిపారు. భక్తులు సమర్పించిన91 రోజుల కానుకలు గాను 48,12,573 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ పరిశీలకులు ఆర్ సమత తెలియజేశారు. కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపకులు ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకురాలు కే విజయ్ కుమారి,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్,ఉప ప్రధానార్చకులు విజయ్ దేవ శర్మ,సిబ్బంది, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## మున్సిపల్ గ్రామ పంచాయితీ వర్కర్లకు కనీస వేతనం 26000/- రూపాయలు చెల్లించాలి - సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముంజం శ్రీనివాస్




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. సిబ్బందికి గత 5.6 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి. రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, మల్టీపర్సన్ వర్కర్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని,

గ్రామ పంచాయితీ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు గ్రామాలలో పట్టణాలలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ పర్మినెంట్కు నోచుకోలేదు. గ్రామ పంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి వారికి వేతనాలు చెల్లించడం లేదు. ఈ వేతనాలు కూడా నెలల తరబడి ఇవ్వకపోవడంతో అర్ధాకలితో, అప్పులు చేసుకుని బతకాల్సిన పరిస్థితుల్లో పంచాయితీ కార్మికులున్నారు. కాగజ్నగర్ మున్సిపల్ లోని రూపాయలు రెండు కోట్ల ఈ.ఎస్.ఐ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయనీ అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని 34 రోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో గ్రామ పంచాయితీ సిబ్బందికీ రూ.5 లక్షల ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు రూ.10,000/-లు ఇస్తామని సర్క్యులర్ జారీ చేసి ఈ స్కీముల యొక్క విధి విధానాలు ప్రకటించలేదు. అందువల్ల అవి అమలు కావడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా గ్రామ పంచాయితీ కార్మికులందరి పర్మినెంట్, కనీస వేతనాలు అమలు చేస్తామని ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తదితర సమస్యలకు పరిష్కారానికి మార్గం చూపాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు రాజేందర్ కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం.దినకర్ కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాడే మోరేశ్వర్ పెరక శ్రీకాంత్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు యూనియన్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు

## మరణించిన జర్నలిస్టుల పిల్లలకు మీడియా అకాడమీ చేయూత

### జర్నలిస్టుల పిల్లలకు ప్రతి నెల 1000 చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లిస్తాం


### మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు

అక్షర విజేత,చొప్పదండి:
మరణించిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు చేయూతను అందించేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ముందుకొచ్చిందని మీడియా అకాడమీ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ప్రతినెల రూ.1000 చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి(2024-25) సంబంధించి బోనఫైడ్ సర్టిఫికెట్ల వివరాలతో ఈ నెల 28వ తేదీ లోపు సెక్రటరీ తెలంగాణ మీడియా అకాడమీ ఇంటి నెంబర్ 5-9-166 చాపల్ రోడ్డు, నాంపల్లి, హైదరాబాద్ 500001 చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కావున మరణించిన కుటుంబాల జర్నలిస్టుల పిల్లల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ అవకాశం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల విలేకరులు తమ తోటి విలేకరుల కుటుంబాలకు చేరే విధంగా చూడాలని కోరారు

## అక్షర విజేత కథనానికి స్పందన

### మహనీయుల విగ్రహాల ముందు వెలగని హైమాక్స్ లైట్లపై స్పందించిన ఎస్సై నందీకర్

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలో గత పది రోజుల నుండి మహనీయుల విగ్రహాల ముందు హైమాక్స్ లైట్లు వెల్లడం లేదని అక్షర విజేత దినపత్రికలో ప్రచురియం చేయడంతో స్థానిక ఎస్సై నందికర్ వెంటనే స్పందించి వీపనగండ్ల మండల కేంద్రానికి సంబంధించిన స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీవో,సెక్రటరీ తో సంభాషించి మహనీయుల విగ్రహాల ముందు వెలగని హైమాక్స్ లైఫ్ లను వెంటనే రిపేరు చేయించి మహనీయులకు వెలుగును పరిచిన స్థానిక ఎస్సై. వెంటనే స్పందించినటువంటి పోలీస్ బృందానికి,అధికారులకు మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సరైన చికిత్సతో బ్లడ్ క్యాన్సర్ ను నివారించవచ్చు

### -యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు గణేష్ జైష్వాల్ వెల్లడి




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : దేశంలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువయ్యారని, సరైన చికిత్సతో బ్లడ్ క్యాన్సర్ ను నివారించవచ్చని హైదరాబాద్ హైటెక్ సిటీకి చెందిన ప్రముఖ వైద్యులు జై షేత్వార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడే బ్లడ్ డిసార్డర్, బోన్ మారో ఫాస్ట్ ప్లాంట్ సక్సెస్ రేట్లు 80శాతం నుండి 90శాతంకు మించిపోయాయని అన్నారు. హైదరాబాద్ లోని హైటెక్ సిటీ హాస్పిటల్ లో బ్లడ్ క్యాన్సర్, బ్లడ్ డిజాస్టర్ స్పై విజయం సాధించిన ప్రపంచ రక్త మజ్జ మార్పిడి అవగాహన మాసం సందర్భంగా కాంకర్స్ తో ప్రత్యేక సెమినార్ నిర్వహించామన్నారు. బ్లడ్ క్యాన్సర్ రుగ్మతలు పూర్తిగా నయం చేయడమే కాకుండా, ఈ చికిత్స ద్వారా సాధారణ రోగుల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బ్లడ్ క్యాన్సర్ ను ద్రవ క్యాన్సర్ అనే పేరుతో కూడా పిలవబడడం జరుగుతుందన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలొమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఇలాంటివి ఉన్నాయని ఆయన వివరించారు. భారత దేశంలోని తెలంగాణలో బ్లడ్ క్యాన్సర్ తో బాదపడే వారు పెరుగుతూనే ఉన్నారని, దీనికి కారణం ఆధునిక నాగరికతతో సహా అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్ ప్రజల్లో అవగాహన లేకపోవడానికి కారణం వారిలో ప్రజల్లో చైతన్యం లేకపోవడమే ముఖ్య కారణమని ఆయన స్పష్టం చేశారు. బ్లడ్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్లలో అనేక రకమైనటువంటి ఎంతోమంది క్యాన్సర్ సమస్యలతో బాధపడుతున్నారని, వారందరికీ శాశ్వత పరిష్కారం కోసం యశోద హైటెక్ సిటీ యాజమాన్యం అండగా నిలుస్తుందన్నారు. ఇలా ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత తమది అన్నారు. అదేవిధంగా తమ ఆసుపత్రిలో పేద ప్రజలకు క్యాన్సర్ తో బాధపడే వారికి కూడా ప్రత్యేక వైద్య సదుపాయాలు రాయితీ కూడా అందిస్తామన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న బ్లడ్ క్యాన్సర్లు నియంత్రించేనేందుకు యశోద హాస్పిటల్ వైద్యం అందుబాటులో ఉందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో వర్ని మండాలానికి చెందిన రామరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహారాష్ట్ర లోని వార్ధ సేవాగ్రం ఆశ్రమంలో జాతీయ రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకర్తల క్యాంప్ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా దేశంలో 23 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ యొక్క విస్తరణ గురించి, మహాత్మ గాంధీ యొక్క ఆశయాలు, ఆలోచన గురించి, సమాజ సేవ గురించి వివరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్.జీ.పి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్.

అక్షర విజేత పటాన్చెరు



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ సమీపంలో గణేష్ గడ్డ దేవాలయం వద్ద యాచకుడిగా ఉన్నటువంటి వృద్ధుడు చనిపోయి ఉండడంతో అతనికి సంబంధించిన వారు ఎవరు లేక నోరుగా లేకపోవడంతో %వీణ=% ఫౌండేషన్ అంత్యక్రియలు నిర్వహించింది. అలాగే తోషిబా కంపెనీ సమీపంలో గుర్తుతెలియని ఒక మృతదేహం లభించడం దానికి సంబంధించిన వారు ఎవరు రాకపోవడంతో అతనికి కూడా అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

## పాఠశాలల బంద్ విజయవంతం

### - ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని సునీల్




అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

విద్య సంస్థల బంద్ విజయవంతం అయిందని ఏ బీ వి పీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. విద్యాశాఖ మంత్రి స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాగర్ నితీష్ కుమార్ లవన్ మాసం వినయ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

### సునితమ్మ అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

బుధవారం హత్నూర మండల కేంద్రంలోని హత్నూర గ్రామంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి నానకరాం గూడ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చిందని సునితమ్మ అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు తెలిపారు. ఉచిత కంటి పరీక్షతో పాటు, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు 387 మంది రోగులు వైద్య సేవలను పొందగ 45 మంది ఆపరేషన్ కు అర్హత పొందితే ఆపరేషన్ చేయించు కోవడానికి 15 మంది ముందుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు మాట్లాడుతూ సర్వేంద్రియానాం నైనం ప్రధానం. మనిషి శరీరంలో అత్యంత విలువైన అవయవాలు నేత్రాలు అని ఆ నేత్రాలను అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంటుందన్నారు. చూపు లేకపోతే సర్వస్వం కోల్పోయినట్టే నని అలాంటి నేత్రాల గురించి ఉచితంగా క్యాంపులు ఏర్పాటు చేసి ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన శంకర ఆసుపత్రిని అభినందించారు. క్యాంపు ఏర్పాటుకు సహకరించిన శంకర కంటి ఆసుపత్రి వారికి మరియు క్యాంపుకు వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడూ అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజాసేవలో ప్రజలకు అండగా ఉండి సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ విజయ్, డాక్టర్ షాహద్, జస్లిన్, కార్తిక తోపాటు వైస్ ఎంపిపి పండుగ రవికుమార్, మాణిక్య రెడ్డి, శ్రీకాంత్ రావు, పాష, మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య, నీరుడి యాదగిరి, మన్నే యాదగిరి, ఎల్లయ్య ఎండి కాజా, జహీర్, మహమ్మద్ సాబీర్, నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ తోపాటు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
%ళి18:42, 26/06/2024రి ఖఎ: ఝఖఅఎ

## బాల్య మిత్రునికి కుటుంబానికి తోటి దోస్తుల సాయం



అక్షర విజేత మందమర్రి

రోడ్డు ప్రమాదానికి గురైన బాల్య మిత్రుని కుటుంబానికి తోటి దోస్తులు బుధవారం ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటారు. మందమర్రి పట్టణానికి చెందిన బుబత్తుల రమేశ్ కుటుంబం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న రమేశ్తో కలిసి ఏడో తరగతి వరకు మేదరిబస్తీ ప్రభుత్వ ప్రైమారీ స్కూల్లో చదివిన బాల్య స్నేహితులు అపన్నహస్తం అందించారు. అందరు కలిసి సేకరించిన రూ.17వేలను రమేశ కుటుంబానికి అందించి స్నేహాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో. కే .శంకర్ ఎస్ .అశోక్ సంపత్ .తిరుపతిరెడ్డి . గంగన్న. బొడ్డుపల్లి సమ్మయ్య

## మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం సందర్భముగా బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ మైదానము నుండి జిల్లా కోర్టు ప్రాంగాణములో గల జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ మీటింగు హాలు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించి జిల్లా న్యాయ సేవ సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కార్యాక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ సునితా కుంచాల, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జ్ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, యువతకు సందేశాన్ని, సూచనలను అందజేసినారు. తదుపరి డ్రగ్స్ దుర్వినియోగంపై ఎస్.ఎస్.ప్రసాద్ ఒక లఘు చిత్రాన్ని నిర్మించి ముఖ్య అధితుల చేతుల మీదుగా యుట్యూబ్ నందు లఘు చిత్రాన్ని ఆవిష్కరించినారు. అనంతరం మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై రాష్ట్ర కార్యాలయము, తెలంగాణ ప్రభుత్వము సరఫరా చేసిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. అంతకు ముందు మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరవేక్షకులు మల్లారెడ్డి, అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ప్రతిమారాజ్, ఇండియన్ సైకియార్టిక్ సొసైటీ తెలంగాణ బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా యువజన అభివృద్ధి అధికారిణి శైలీ, విజయానంద్ ఇందూర్ లయన్స్ క్లబ్, స్వచ్ఛంద సంస్థలగు స్నేహా సొసైటీ సెక్రెటరీ సిద్దయ్య, గ్రేసీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శోభా రాణి, పలువురు న్యావవాదులు, జిల్లా మైనారిటీ రెసిడేన్షియల్ పాఠశాల, కళాశాల, కాకతీయ కళాశాల, ఇతరా ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడీ సి.డి.పి.వో.లు, సూపర్వైజర్లు, టీచర్లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, రాష్ట్ర స్థాయి నుండి నియమించబడిన కమ్యునిటీ కో-ఆర్డినేటర్ షేఖ్ వసీం పాల్గొన్నారు.

## పాలెం గ్రామపంచాయతీకి నిధులు మంజూరైన పనులు ఎందుకు చేపట్టడం లేదు..?

### -చిత్తశుద్ధి లేని అధికారుల నిర్లక్ష్యమేనా



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ

నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరడంతో, అప్పట్లో గ్రామస్తుల, స్థానిక సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ పలిగిరి రవి, వార్డు సభ్యులు, వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, నూతన గ్రామపంచాయతీ నిర్మాణనికి నిధులు మంజూరు చేయాలంటూ గ్రామపంచాయతీ తీర్మానం చేసి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి విన్నవించడమే కాకుండా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అంతే కాకుండా కాంట్రాక్టర్ బి.ఆర్.ఎస్ నాయకుడు ఎం.ఏ ఆరిఫ్, అప్పటి బిఆర్ఎస్ నాయకులు సాయన్న, గంగన్న, గ్రామస్తులు సైతం నూతన గ్రామపంచాయతీకి నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ఎన్నోసార్లు మంత్రిని కలిసి విన్నవించారు. దీంతో గత ఎనిమిది నెలల క్రితం నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి మాజీ మంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి స్పందించి వెంటనే సుమారు 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు సమాచారం. నిధులు మంజూరు కావడంతో గ్రామపంచాయతీ తీర్మానం చేసి, గ్రామస్తుల కోరిక మేరకు గ్రామపంచాయతీని పూర్తిగా తొలగింపజేశారు. గత, ఎనిమిది పది నెలలుగా గ్రామపంచాయతీ లేకపోవడం, గ్రామపంచాయతీని కూల్చివేసిన ప్రాంతంలో చదువులు చేసి బదిలీ వేశారు. దీంతో గ్రామ పంచాయతీకి పనులను వచ్చేవారికి నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మోర్తాడ్ మండలంలోని చాలా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీకి నిధులు మంజూరు అవ్వగానే పనులు పూర్తి చేశారు. పాలెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ గత 8, పది నెలలుగా గ్రామపంచాయతీ నిర్మాణం పనుల జాడ లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం, లేదా అప్పట్లో తామంటే తాము గ్రామపంచాయతీ నిర్మాణం పనులు చేపడుతామని పోటీ పడడం వల్ల తెలియదు కానీ ఇప్పటివరకు గ్రామపంచాయతీ పనులు చేపట్టకపోవడం వల్ల, స్థానిక గ్రామస్తులతోపాటు, స్థానిక కార్యదర్శి, కారోబార్, సిబ్బంది, నానా ఇబ్బందులకు గురవుతున్నారు. 10 నెలలుగా గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. అభివృద్ధి పనుల పట్ల ఇంత నిర్లక్ష్యం వాయించడం పట్ల అధికారుల, ప్రజాప్రతినిధుల పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అధికారుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదని పాలెం గ్రామపంచాయతీ నిర్మాణం పనులు ఇప్పటికీ చేపట్టకపోవడం పట్ల నిదర్శనంగా నిలిచింది అని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా నూతన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం పనులు కొనసాగుతాయని గ్రామస్తులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఒకవేళ కాంట్రాక్టర్ ముందుకు రాకపోతే అదే గ్రామానికి చెందిన జిల్లాలో ఎక్కడలేని విధంగా నాణ్యతతో కూడిన స్మశానవాటిక నిర్మించిన వ్యక్తికి అప్పగిస్తే, నాణ్యతతో కూడిన గ్రామపంచాయతీ పనులు చేపడతారని కొందరు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా అధికారులు ఇప్పటికైనా నిద్ర నుంచి మేల్కొని మంజూరైన నిధులతో నూతన గ్రామపంచాయతీ అభివృద్ధి పనులను చేపట్టేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నర్సాపూర్ పూర్ లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సందర్భంగ ప్రతిజ్ఞ



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

నర్సాపూర్ పట్టణ లో బుధవారం నాడు తెలంగాణ ప్రభుత్వం ఆబ్కారీ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అద్వర్యం లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతొ ప్రతిజ్ఞ నేను మారక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగం పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతామని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల వలన సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారం పోలీసులకి తెలియ జేస్తానని డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగాపనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం లొ బాగా స్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. గురుకుల పాఠశాల నుండి విద్యార్థులు భారీగా ర్యాలీ గా బయలు దేరి నర్సాపూర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఎన్ సిసి యూనిఫామ్ ధరించి కవాత్తూ చేస్తూ స్లోగన్ ఇస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై పుష్పరాజు, ఆబ్కారీ ఎసై రాఘవేంద్ర రావు లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ కి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం తొ రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, ప్రతిజ్ఞ లు చేసి ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత పోలీస్ ఆబ్కారీ శాఖ తీసుకుందని అన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు డ్రగ్స్ భారిన పడకుండా అవగాహన కల్పించాలని ఈ రోజు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వల్ల నేర ప్రవుత్తి పెరిగి ప్రజలు పెడదారిన పడకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.

## కార్మిక సంఘాల నేతలపై ఖమ్మం నగరపాలక సంస్థ పెట్టిన అక్రమ కేసు నేడు కొట్టివేత



అక్షర విజేత ఖమ్మం టౌన్ :

ఖమ్మం: 2018 లో మున్సిపల్ కార్మికులు కనీస వేతనాలు, ఇతర డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్త సమ్మె జరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ పోటీ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించడంపై ఎ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యు, ఐ.ఎన్.టి.యుసి, ఐ.ఎఫ్.టి.యు మున్సిపల్ కార్మిక సంఘాలు వ్యతిరేకించినందుకు నాయకులు మంద వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణు వర్ధన్ రెడ్డి, సి.హెచ్.విప్లవకుమార్, జినక శ్రీను, తాళ్ళపల్లి రాములు పై నగర పాలక సంస్థ అక్రమంగా కేసు పెట్టడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. 2018 సంవత్సరంలో నాయకులపై పెట్టిన కేసు నేడు కొట్టివేయడం జరిగిందన్నారు. కార్మిక సంఘాల నాయకులపై పెట్టిన కేసు కోర్టులో నాయకుల తరపున వాదనలు వినింపి కేసు కొట్టివేతకు సహకరించిన లాయర్లు పొట్లపల్లి విప్లవ కుమార్, సంధ్యా లకు మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు..

## సొంతం పంచాయితీ ని అకస్మిత తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి.

నేడు జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామ సచివాలయాన్ని పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం పాల్గొనడం జరిగింది.పంచాయతీ లో గల సమస్య పై అధికారులను వివరణ కోరడం జరిగింది .. అన్ని డిపార్ట్మెంట్లో సరైన పత్రాలు లేకపోవడం, రిజిస్టర్ పాటించకపోవడం, సెక్రటరీ, సర్పంచ్ సంబందించిన అధికారులకు నిర్లక్ష్యంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.. గత ప్రభుత్వం వల్ల పడ్డ ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ లో ఎటువంటి సమస్య ఉన్న సంబంధిత అధికారులు నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయగలరని తెలిపారు.

విజేత



గురువారం జూన్ 27,2024
హైదరాబాద్

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం



SUBSCRIBE
ENABLE
NOTIFICATION




## చంద్రయ్య మృతికి నామ సంతాపం - నివాళు-ఫోన్ లో పరామర్శ॥



అక్షర విజేత ఖమ్మం :
బీఆర్ఎస్ పార్టీ వైరా మండల నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు తండ్రి ఏదునూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందగా, బుధవారం వైరాలో దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఏదునూరి శ్రీనివాసరావు కు ఫోన్ చేసి, పరామర్శించి, వారి తండ్రి గారి మృతికి సంతాపం తెలిపి, నివాలర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని కోరుకున్నారు. దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మానసిక భరోసా కల్పించారు.

కనకమేడల సంతాపం ు–

కాగా నామ నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మంలోని నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో పార్టీ నాయకులు వైరా వెళ్లి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, చంద్రయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, షేక్ సైదా, వీసం శ్రీనివాసరావు, గుగ్గిళ్ల రాధాకృష్ణ, వాకదాని కోటేశ్వరరావు, శింగారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ర్యాలీ నిర్వహణ



అక్షర విజేత, మోర్తాడ్ : అంతర్జతీయ మాదక ద్రవ్యల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మోర్తాడ్ జూనియర్ కళాశాల నుండి బస్టాండ్ మీదుగా గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు గానీ, యువత, ఇతరత్రా వ్యక్తులు గాని గంజాయి, కల్తీకల్లు, మద్యం, పలు ఇతరత్రా మాదక ద్రవ్యాలను సేవించి, తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు విన్నవించారు. ఒకసారి మాదకద్రవ్యాలకు బానిసలు అయితే బయటకు వచ్చే పరిస్థితి లేదని, ఆస్పత్రికి వెళ్తే లక్షల్లో ఖర్చు అవుతుందని, ఇల్లు గుల్ల అవుతుందని వారు పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం, సేవించడం వల్ల కుటుంబ సభ్యులు అప్పులపాలై వీధిపాలవుతారని అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని వారు కోరారు. అంతేకాకుండా మాదకద్రవ్యాలకు బానిసలైన వారు శారీరకంగా, మానసికంగా, అనారోగ్యానికి గురవుతారని, అంతేకాకుండా ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు బయటకు వెళ్లి వచ్చిన తర్వాత వారు ఎలా నడుస్తున్నారు, వారిప్రవర్తన ఏ విధంగా ఉంది గమనిస్తూ పిల్లలపై దృష్టి సారించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఎవరైనా ఎంతటి వారైనా మాదకద్రవ్యాలను సేవిస్తే అట్టి సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని ప్రిన్సిపల్, అధ్యాపక బృందం కోరారు.



## మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలి




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్ కుమార్ తోపాటు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్ల తో పాటు వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల తో పాటు మోర్తాడ్ మండల పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ పై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్లే కార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ లు నిర్వహిస్తూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ముందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ఎస్సై జి.అనిల్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నియంత్రించే బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని, ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరిస్తే మాదక ద్రవ్యాలను అనతి కాలంలోనే నియంత్రించి, మంచి సమాజాన్ని మంచి గ్రామాలను తీర్చిదిద్దవచ్చన్నారు. ముఖ్యంగా యువత గంజాయి, నాటు సారా, కోకోయిన్ లాంటి మాదక ద్రవ్యాలను సేవించి తమ కుటుంబాలను వీధి పాలు కాకుండా చూడాలని ఆయన కోరారు. ఎవరైనా ఎక్కడైనా నాటు సారా కాచిన, కల్తీ కల్లు తయారుచేసిన, కల్తీ మద్యం తయారు చేసిన, కోకైన్ లాంటి మత్తు పదార్థాలకు యువతతో పాటు విద్యార్థిని విద్యార్థులు, వాటికి అలవాటు పడకుండా దూరంగా ఉండి ఉన్నత విద్య అభ్యసిస్తూ తమ తల్లిదండ్రులు గర్వించే విధంగా ఉన్నత స్థాయి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై కోరారు. అంతేకాకుండా ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను పోలీస్ శాఖ గోప్యంగా ఉంచుతుందని ధైర్యంగా సమాచారం అందించి, సమాజాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మోర్తాడ్ మండల ఎస్సై, జి .అనిల్ కుమార్ కోరారు.

## అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సింగరేణి ఉద్యోగి,కాంగ్రెస్ నాయకులు బన్న లక్ష్మన్ దాస్,




అక్షర విజేత మందమర్రి
మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్ దాస్ 25.06.2024 మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ బి.ఎస్.ఎ.వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ .చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు.

అంబెడ్కర్ జాతీయ అవార్డు పొందిన సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బన్న లక్ష్మన్ దాస్ పని చేసిన ప్రతి పని లో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని,ఏ సంస్థ లో చేసిన ప్రజల కు దగ్గరగా ఉంది కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుండి తీసుకోవడం ఆనందించదగినదని అన్నారు. 2002 లో సా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి,వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని . అన్నారు ,స్వేరోస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,సర్పంచ్ తిరుపతి . కలసి "ఈచ్ వన్ టీచ్ టెన్" కార్యక్రమం మంచి ఫలితాలను అందించింది అలాగే మంచిర్యాల ఎన్టీఆర్.నగర్ లో విద్యార్థులు, పేరెంట్స్,ప్రిన్సిపాల్ రమణ కుమార్,జన్నారం ఇందన్ పల్లి లో జాడి మురళి .కలసి జిల్లా కలెక్టర్ గా పని చేసిన అప్పటి ఆర్వి.కర్ణన్,. డీఈవో.రమాకాంత్ రావ్, వయోజన విద్యా సంచాలకులు పూరుషోత్తం నాయక్ . సలహాలతో 100 శాతం అక్షరాస్యతను సాధించడం జరిగిందని, స్వేరో హరితహారం లక్షటి పేటలో .అబ్దుల్ అజార్ తో కలసి మొక్కలను పెంచడం, చెట్లు ఉపయోగం కోసం అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ,సామాజిక అంశాలపై మొదటి నుండి పని చేయడం వల్ల నే అవార్డు వచ్చిందని అవార్డు గ్రహిత బన్న లక్ష్మన్ దాస్ అన్నారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,కవి,గాయకులు,రచయిత,కాంగ్రెస్ నాయకులు దరువు ఎల్లన్న .కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓయూ జెఏసి కన్వీనర్ దుర్గం భాస్కర్, ఏఐటీయూసీ.బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, మాజీ ఎంపిటిసి బన్న స్వరూప కుటుంబ సభ్యులు,యోగ శిక్షకులు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యదర్శి బాదే వెంకటేష్ పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగి కి అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా దరువు ఎల్లన్న,దుర్గం భాస్కర్, దాగం మల్లేష్ పలువురు అభినందనలు తెలియ చేశారు.

## కామ్రేడ్ డి.వి కృష్ణ స్థూపం ఆవిష్కరణకు తరలిరావాలి



అక్షర విజేత మోర్తాడ్ : ప్రజాపంథా సిద్ధాంత మార్గదర్శి కామ్రేడ్ డి.వి.కృష్ణ స్థూపం ఆవిష్కరణ కార్యక్రమంకు తరలి రావాలని సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జి.కిషన్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో కామ్రేడ్ డి.వి.కృష్ణ, స్మారక స్తూప ఆవిష్కరణ, వర్ధంతి కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విప్లవొద్యమం పురోగతికి కొత్త ఎత్తుగడలు, పంథా, కార్యక్రమం అవసరం అని మొక్కవోని దీక్షతో పార్టీ లోపల, బయట పోరాడి భారత విప్లవ పంథాకే మహా విప్లవ నేతగా నిలిచాడు అన్నారు. కామ్రేడ్ డి.వి.కృష్ణ అన్న ఉద్యోగాన్ని వదిలి విప్లవోధ్యమ నిర్మాణంకు కృషి చేసిన ఆదర్శప్రాయుడన్నారు. సమకాలిన పరిస్థితులకు అనగుణంగా విప్లవ పార్టీలు తమను సైదాంతికంగా తీర్చి దిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పిన నేత అని అన్నారు. అతివాదం మితవాదం రెండు విప్లవోద్యమానికి నష్టకరమని, ప్రజాపంథాలో విప్లవోధ్యమ నిర్మాణంకు పునుకోవడమే సరియైన మార్గం అని నిరూపించిన గొప్ప విప్లవ సైద్ధాంధికర్త అని ఆయన కొనియాడారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు చెప్పినట్టు ప్రజలే చరిత్ర నిర్మాతలు అని, ప్రజలు లేని విప్లవాలు విజయవంతం కాలేవని ప్రపంచ చరిత్ర తెలుపుతుందని సిద్ధాంతాన్ని నవీనపరిచిన గొప్ప విప్లవ పితామహుడు అని ఆయన కొనియాడారు. కామ్రేడ్ డి.వి. కృష్ణ ,నేటి విప్లవ తరానికి మార్గదర్శకుడు అన్నారు. బధవారం కామ్రేడ్ డి.వి.కృష్ణ రెండవ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్మారక స్థూపవిష్కరణతో పాటు రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన విప్లవ శ్రేణులకు పిలుపును ఇచ్చారు. స్థూపంను సి.పి.ఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) అలిండియా కార్యదర్శి కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్ చేయనున్నారు అని, రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే.జీ.రాంచందర్, కె. రమ, వి. ప్రభాకర్, ఓ. పి .డి. ఆర్ .అలిండియా అధ్యక్షులు సి.హెచ్. భాస్కర్రావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మాజీ రాష్ట్ర నాయకులు కె. యాదగిరి, డీ.వీ.కే.అన్న కూతురు డి. దీప తదితరులు పాల్గొంటారు అని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకమిటీ సభ్యులు రాజేశ్వర్, మజీద్, దుర్గయ్య, చిన్నక్క, నరసయ్య, పోశెట్టి ,దయాల్ సింగ్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవం



అక్షర విజేత మరిపెడ:–
మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మారకద్రవ్యాల వినియోగం ద్వారా వచ్చే అనార్ధాలను గురించి విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ కవిత అవగాహన కల్పించారు విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం పోటీలను నిర్వహించారు అదేవిధంగా విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను అందజేశారు అంతర్జాతీయ భారత ద్రవ్యాల నివారణ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ మరియు అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి: చారకొండ బాబు గంజాయి లాంటి మత్తుపదర్థాలకు దూరంగా ఉండండి.



అక్షర విజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం సందర్బంగ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ చారకొండ బాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం,ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల కు బానిసలు అవ్వకుండా,మంచి భవిష్యత్తు కొరకు ఉన్నతమైన చదువుల కొరకు బంగారు బాట యువత నడవాలని అని అన్నారు.డ్రగ్స్,గంజాయి విక్రేతలు,సరఫరాదారుల సమాచారం తెలిసిన ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల విక్రయితదారులకు సహకరించకుండా పోలీసు వారికి సమాచారం ఇచ్చి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారినీ నివారించుటకై సహకరించాలని అని అన్నారు.వనపర్తి జిల్లా పోలీసు యంత్రాంగం మరియు చిన్నంబావి మండల పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.డ్రగ్స్,గంజాయి కొనుగోలు చేస్తూ యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అని సందర్భంగా తెలియజేశారు.తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి,గుట్కాలటి మత్తుపదార్థాల రహిత రాష్ట్ర నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అని అన్నారు.మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100 లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ ఇన్చార్జ్ చారకొండ బాబు వనపర్తి జిల్లా ప్రజలను మరియు చిన్నంబావి మండల ప్రజలను కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పోలీసులు గోప్యంగా ఉంచుతారని అన్నారు.

## 29న వాహనాలను వేలం వేస్తాం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో అక్రమంగా సారా, నాటు సారా, నల్ల బెల్లం అక్రమంగా నిషేధించిన అక్రమ సారా రవాణా చేస్తుండగా ద్విచక్ర వాహనాలను పట్టుకున్నట్లు మోర్తాడ్ మండల ఎక్సైజ్ సీ.ఐ. గుండప్ప తెలిపారు. పట్టుకున్న రెండు ద్విచక్ర ఎలక్ట్రిక్ బైక్ లను ఈనెల 29న మోర్తాడ్ ఎక్సైజ్ కార్యాలయం ముందు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. వాహనాలను బైకులను, దక్కించుకునేవారు 25 శాతం ఈ.ఎం.డి చెల్లించి ఈనెల 29న బైకుల వానాల వేలం పాటలో పాల్గొని దక్కించుకోవాలని పేర్కొన్నారు.

## రైతన్నలకు రేవంతన్న ప్రభుత్వం అండ

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం అని, తెలంగాణ రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిన గొప్ప ఘనత అని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. రైతన్నలకు రేవంతన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుబిడ్డగా తనకు ఆనందంగా ఉందన్నారు. వ్యవసాయం ఒక పండగల..రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

## విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ప్రత్తిపాటి

## లోకేష్ నాయకత్వంలో రూపురేఖలు మారనున్న పాఠశాలలు: ప్రత్తిపాటి




అక్షర విజేత చిలకలూరిపేట
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో మౌలిక వసతుల కల్పన, వాటి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో త్వరలోనే పాఠశాలల రూపురేఖలన్నీ మారబోతున్నాయన్నారు. సైకో జగన్ పాలనలో పూర్తిగా చిన్నభిన్నమైన ఈ రంగాన్ని పునాదుల నుంచీ సరిచేయాల్సిన అవసరం ఉందన్నదే అందరి అభిమతంగా తెలిపారు ప్రత్తిపాటి. బుధవారం చిలకలూరిపేట మండలం మురికిపూడి, నాదెండ్ల మండలం గణపవరంలోని శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యా కిట్లు అందించారు. స్టూడెంట్ కిట్ పేరుతో బ్యాగ్ లు, పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ తదితర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ప్రత్తిపాటి. తర్వాత ఆయన మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలి ప్రభుత్వ కార్యక్రమం ఇదేనని, విద్యార్థులకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ రాష్ట్రం, దేశానికైనా విద్యార్థులే భవిష్యత్తు అని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఏర్పడాలని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన మంచి ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఏర్పడే అవకాశం ఉందన్నారు. దేశవిదేశాల్లో ఉన్నతస్థానాల్లో రాణిస్తున్న తెలుగువారే అందుకు నిదర్శనమన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తే ఏ స్థాయికైనా ఎదిగే దానికి అవకాశం ఉందని.. అందుకనే విద్యార్థులకు స్టూడెంట్ కిట్ పేరుతో విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్నామని చెప్పారు ప్రత్తిపాటి. విద్యా కిట్లపై జగన్ ఫొటో ఉన్నా సమయానికి అందివ్వాలనే ఉద్దేశంతో పంపిణీ చేయమని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు తన గొప్పమనసును చాటుకున్నారని కొనియాడారు. ఇదే సమయం లో మాజీముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఫొటోల పిచ్చి తప్ప పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించలే దన్నారు ప్రత్తిపాటి. విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకుంటూ కసి, పట్టుదల తో చదివి కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఈ దేశంలో ఎలాంటి అత్యున్నత స్థానానికి చేరుకోవాలన్నా విద్య ద్వారా సాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పేదవాడు రాష్ట్రపతి, ప్రధాని అయిన సందర్భాలే అందుకు తార్కాణమన్నారు ప్రత్తిపాటి. వీటన్నింటిపై సమగ్రవిజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం రాష్ట్రం కష్టాలను తన భుజస్కంధాలపై వేసుకున్నారని, గాడి తప్పిన పాలనను పట్టాలపైకి తీసుకొచ్చే బాధ్యతను తీసుకున్నారన్నారు. వీటన్నింటిపై ప్రజలు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రత్తిపాటి. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్లాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థులు ఎంత వృద్ధి చెందితే అంతగా దేశం, రాష్ట్రాభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధ్యమై నన్ని ఎక్కువ నిధులు తీసుకొచ్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని.. గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు ప్రత్తిపాటి పుల్లారావు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపు: డాక్టర్ మధుబాబు



అక్షర విజేత రాజోలి 26/జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు యువతకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి వారి యొక్క జీవితం బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని, డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలను దూరంగా ఉండాలని సూచించారు మరియు తల్లిదండ్రులకు పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు కావడం వల్ల వారి యొక్క జీవితం పాడు ఆవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ బి నోడల్ అధికారి జయప్రకాష్, వైద్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్త సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఎండలో గురువు గొడుగు నీడలో ర్యాలీ



అక్షర విజేత మరిపెడ:-
జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాంపురం మరిపెడ నందు అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మా దకద్రవ్యానికి వ్యతిరేకంగా, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సునీల్ సారు మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని పీడిస్తున్న మద్యపానం ధూమపానం డ్రెస్ ఇతరత్రా మాదకద్రవ్యాలు వాడుతూ తమ కుటుంబాలను కూల్చుకుంటున్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మత్తు మైకంలో ఏమి చేస్తున్నారో తెలియక సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారు. కాబట్టి క్రమశిక్షణతో నీభద్ధతితో యువత ,విద్యార్థులు తమ జీవితాలను మార్చుకోవాలని కోరారు. ఇందులో సిహెచ్ ప్రభాకర్ రావు, మంగు సార్, హరి సార్, ఇందిరా మేడం, లాల్ చందు ,పి. ఈ. టి మేడంలు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేంద్రం బొగ్గు గనుల వేలం ఆపాలి.

**సింగరేణికి నేరుగా కేటాయించాలి.**

**ప్రదర్శన, ధర్నా కార్యక్రమం విజయవంతం చేద్దాం.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28న నిర్వహిస్తున్న కేంద్రం బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని, సింగరేణికి నేరుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రదర్శన, ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించింది. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. సహజంగానే సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నది. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రవేటు సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రము నుండి బొగ్గు గణేష్ కంపెనీ, బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీన బడి దానిమీద ఆధారపడినటువంటి ప్రజలు బుగ్గని కార్మికులు అన్యాయాన్ని గురయ్యే అవకాశం ఏర్పడింది. సింగరేణి ఉంటేనే టిప్పర్లు నడుస్తాయి, సింగరేణి ఉంటేనే లారీలు నడుస్తాయి, సింగరేణి ఉంటేనే వ్యాపారాలు నడుస్తాయి. సింగరేణి ఉంటేనే మనగడ కొనసాగుద్ది. ఉంటేనే ఉపాధి అవకాశాలు ఉంటాయి. ఇతర ప్రజలు దానిమీద ఆధారపడి బతుకుతారు. ఉంటేనే బొగ్గు శుద్ధి కర్మాగారం వస్తది. ద్వారానే ఎరువుల కర్మాగారం సిమెంటు కర్మాగారం వచ్చి నిరుద్యోగ సమస్య కొంత పరిష్కారానికి దారి ఏర్పడుతది. ప్రైవేటు వాళ్లకి ఇవ్వడం వలన బొగ్గు రంగ మొత్తం నిర్వీర్యం అయిపోయే ప్రమాదం ఉంది. అలాంటి సిరుల తల్లిని సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని, ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే భారీ ధర్నాలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

విజేత
గురువారం జూన్ 27,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION


## మొగుళ్ళపల్లి మండలంలో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర,



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల మరణించిన మేధరమెట్ల గ్రామ వాస్తవ్యులు కీ.శే కొమురయ్య మరియు అనారోగ్యంతో మరణించిన బంగ్లాపల్లి గ్రామానికి చెందిన కీ.శే గోనెల వర్షిత, కీ.శే అనుముల మోహన్ రెడ్డి. ఇంటికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ..వారి వెంట జెడ్పీటిసి జోరుక సదయ్య.బి అర్ ఎస్ మండల నాయకులు. ప్రజా ప్రతినిధులు, , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రెండవ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యే లతో మాజీ సీఎం కేసీఆర్ సమావేశం

### కెసిఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని చేరుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి లోని తమ ఫామ్ హౌస్ లో రెండవ రోజు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పరచుకున్నారు. ముందుగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేరుకున్నారు. ఇటీవల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ లో చేరికల పట్ల మంగళవారం రోజున బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఫామ్ హౌస్ లో సమావేశం ఏర్పరుచుకున్నారు. నిన్నటి రోజున వీలుకాని ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్య నేతలు ఈరోజు కేసీఆర్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అధ్యక్షుడి మార్పు విషయం గురించి చర్చించినట్లు సమాచారం. సమావేశానికి హాజరు అయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్టీ నేతలకు గులాబీ అధినేత కేసిఆర్ పార్టీ వీడిన నేతల విషయం పట్ల అధైర్యం చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించి రాజకీయ వ్యూహాల గురించి దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. కెసిఆర్ గతంలో అసెంబ్లీ,లోక్ సభలో చేసిన తెలంగాణ ఉద్యమ పోరాటాల గురించి ఎమ్మెల్యేలతో మలినం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆర్మూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితర పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కొరకు సీ అండ్ ఎం డి ని కలిసిన ఏఐటియుసి నాయకులు



అక్షర విజేత మందమర్రి
సింగరేణిలో పనిచేస్తున్న కన్వేయన్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎం డి బలరాం నాయక్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కన్విన్స్ డ్రైవర్ల వేతనాలు కాంట్రాక్టర్లు చెల్లించడం లేదని మరియు వారికి సీఎం పీఎఫ్ డబ్బులను కూడా చెల్లించ కుండా కాంట్రాక్టర్లే దండుకుంటున్నారని కన్వెన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేసిన యాజమాన్యం కాంట్రాక్టర్లచే చెల్లించే విధంగా చూడాలని కన్వెన్స్ డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని భూ నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం టెండర్లు ఇస్తే కొందరు దళారులు ఆ టెండర్లను సబ్ టెండర్లకు ఇచ్చి డ్రైవర్లను కనీస వేతనాలు చెల్లించకుండా మోసగిస్తున్నారని భవిష్యత్తులో ఈ టెండర్లను భూ నిర్వాసితులకు లేదా నిరుద్యోగులైన సింగరేణి కార్మికుల పిల్లలకు ఇవ్వాలనీసి సి %డ% ఎండి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే ఉన్నతాధికారులకు కన్వెన్స్ డ్రైవర్లకు కాంట్రాక్టర్లు సీఎం పిఎఫ్ చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, సెక్రటరీ జెట్టి మల్లయ్య, అసిస్టెంట్ సెక్రటరీ వెల్ది ప్రభాకర్, ఏ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక రిజర్వేషన్లపై పార్లమెంటులో ప్రకటన చేయాలి

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో దేశంలో సామాజిక రిజర్వేషన్లపై ప్రధాని మోదీ స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఇటీవల పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఢిల్లీలో అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో బీసీలకు చీకటి పాలన అన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా..ఎవరు ప్రధానమంత్రి అయినా బీసీలకు గురకబెట్టింది ఏమీ లేదన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా..జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండా..బడ్జెట్ కేటాయింపులు చేయకుండా..బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున బిజెపి ప్రభుత్వానికి మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ రాకుండా 240 సీట్లకే పరిమితమైందన్నారు. బీసీలకు తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా మరో మహా మండల్ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాల భారినపడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు- జూ. సివిల్ జడ్జ్




అక్షర విజేత: చింతలపూడి
మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి. మధు బాబు సూచించారు.బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మధు బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మత్తులో యువత పడరాదు అని అన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత చేపట్టాలని జూనియర్ సివిల్ జడ్జి మధు బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు మరియు సోషల్ వర్కర్ అక్బర్ అలి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, న్యాయవాదులు వి. సుందరావు, రాజ్ కుమార్, విజయరావు, ఫరూక్ ఆలీ లు పాల్గొన్నారు.

## మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి

### గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

### డ్రగ్స్ రహిత సమాజానికి పాటుపడదాం

### సీఐ ప్రకాష్ గౌడ్ ఎస్సై ఉపేంద్ర చారి



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ పోలీస్ సిబ్బంది విద్యార్థులతో మాదకద్రవ్యాలు వాటి ప్రభావాలపై అక్రమ రవాణా నిరోధంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇందులో కళాశాల విద్యార్థులు 100 మంది పాల్గొన్నారు అలాగే పట్టణంలోని పబ్లిక్ స్థలాలలో ఆటోలకు యాంటీ డ్రగ్స్ స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా చొప్పదండి సిఐ విద్యార్థుల మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని మత్తు పదార్థాలకు బానిసలు అయితే జరిగే చెడులు ముఖ్యంగా కుటుంబాలు విచ్ఛిన్నం ఆర్థికంగా నష్టపోవడం సమాజంలో చిన్న చూపు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడతారని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పర్మానాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు మండలంలో ఎవరైనా గాంజా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి ఏవైనా వివరాలు ఉన్న తమకు సమాచారం అందించాలని కోరారు

## సభ్యులు రాక మండల సర్వసభ్య సమావేశం వాయిదా



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం10 గంటలకు ఎంపీపీ రవళి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్ప సభ్యులు ఎవరు రాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది.ఎంపీపీ రవళికి మొదటి సర్వసభ్య సమావేశానికి సభ్యులు ఎవరు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.
కార్యక్రమంలో ఎంపీపీ రవళి ఎంపీడీవో స్వాతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన సిఐ సైధా మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



అక్షర విజేత గజ్వేల్:
మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు నేడు మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ సిఐ బి సిఐ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## యువత మత్తు పానీయాలు దూరంగా ఉండి నేటి తరానికి ఆదర్శంగా ఉండాలి

## - అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారక ద్రవ్యాలు నిరోధించాలని ర్యాలీ




అక్షరవిజేత,హైదరాబాద్ ప్రతినిధి : అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున లాలాపేటలో అంతర్ జాతీయ మారక ద్రవ్యాలా నిరోధక దినమును పురస్కారించుకొని వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు వివిధ కళాశాల విద్యార్థి విద్యార్థులు మహిళా సంఘాలప్రతినిధులు మత్తు పానీయాలు వద్దు ఆరోగ్యం కాపాడుకోవడం ముద్దు మత్తు పానీయాలు బానిస కావద్దు నూరేళ్ళ జజీవితాలను నాశనం చేసుకోవద్దు మత్తు పానీయాలు దూరంగా ఉండండి యువత భావితరాలకు ఆదర్శంగా ఉండండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగినదిఅప్స వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు వివిధ కళాశాల విద్యార్థి విద్యార్థులు మహిళా సంఘాల ప్రతినిధులు ర్యాలిట్ నిర్వహించడం జరిగినదిఈ కార్ర్యమం ను ఉద్దేశించి అప్స సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డ్రగ్స్,గాంజ,గుట్కా ,పాన్ మసాలా ,సిగరెట్ లాంటి యువత బానిస అయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు యువతలో మార్పు రావాలని ఉద్దేశం లో బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తో లాలపేట్ అంబేత్కర్ విగ్రము నుండి లలపేట్. బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహిస్తూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి డ్రగ్స్ వాడడం వలన శారీకంగా మానసికంగా ఒత్తిడి పెరుగుతుంది కుటుంబంలో ఉద్రిక పెరుగుతుంది,తమ కుటుంబ జీవితాలు రోడ్డున పడుతాయి . మారక ద్రవ్యాలకు బానిసైన వారు మానసిక వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలని అన్నారు మత్తు పానీయాలు వద్దు ఆరోగ్యం కాపాడుకోవడం ముద్దు మత్తు పానీయాలు బానిస కావద్దు నూరేళ్ళ జీవితాలను నాశనం చేసుకోవద్దు మత్తు పానీయాలు దూరంగా ఉండండి యువత భావితరాలకు ఆదర్శంగా ఉండండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అప్సర ప్రతినిధులు వివిధ సంస్థల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## .మినీ గురుకులం( ఎస్టి బాలికల ) లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

### జూలై 2 వరకు చివరి గడువు.

### రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నస్రుల్లాబాద్ మండల పరిధిలోనాచుపల్లి గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 కొత్త అడ్మిషన్లు, 2 వ తరగతి నుండి 5 వ తరగతిలో మిగిలిన ఖాళీ సీట్లకు ఎస్టీ విద్యార్థినులు వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. నాచుపల్లి మండలాలకు చెందిన విద్యార్థినులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తులు మినీ ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో సమర్పించాలన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ఈలో విద్యాబోధన ఉంటుందని చెప్పారు. జూలై 5 న లాటరీ ద్వారా విద్యార్థినులు ఎంపిక జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో ఉంటుందని అన్నారు. నాచుపల్లి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక ప్రకటన తెలిపారు

## మున్సిపల్ కార్మికుల కష్టం కాంట్రాక్టర్లకు కమిషన్ల దోపిడీ.

### -మున్సిపల్ కార్మికులకు థర్డ్ పార్టీ కాంట్రాక్టు జీవో ఆర్టీ ఉపసమరించుకోవాలి.

### -నూతన పిఆర్సి ప్రకారం వేతనాలు ఇవ్వాలి

### -కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

### -స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కు వినతి.




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు థర్డ్ పార్టీ కాంట్రాక్టు జీవో ఆర్టీ నెంబరు 1037 ఉపసమరించుకోవాలని ,కనీస వేతనము నూతన పిఆర్సి లో 26000/- ఇవ్వాలని, ఈ సందర్భంగా కోరారు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా శానిటేషన్ సిబ్బందికి 21000/-, ఇతరులకు 23000/- ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మర్రి కుంట నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ 14 కోరికలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు .అనంతరం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జీవో ఆర్ టి నెంబర్ 1037 ను ఉపసంహరించాలి, నూతన పిఆర్సి లో కనీస వేతనం 26,000గా నిర్ణయించి ఇవ్వాలి . డిమాండ్ చేశారు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ శానిటేషన్ కార్మికుల కనీస వేతనం 21000/- ఇవ్వాలని, ఇతరులకు 23000 ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో ఆర్టీ నెంబర్ 60 , 63 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు ఇవ్వాలని కోరారు. గత 20, 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి థర్డ్ పార్టీ కాంట్రాక్టు పద్ధతి ద్వారా నూతన కార్మికులను తీసుకునే ఆలోచన ఉపసంహరించాలని, అట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నేడు అమలవుతున్న గ్రూపుల పద్ధతిలో నేరుగా మున్సిపల్ కమిషనర్ ద్వారా వేతనాలు ఇచ్చే పద్ధతిని కొనసాగించాలని, లేనిచో కాంట్రాక్టర్లకు కమిషన్ల పేరుతో దోచిపెట్టడం ,కష్టపడి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను దోపిడికి గురి చేయడం తప్ప వేరే కాదని విమర్శించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి వనపర్తి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యాదగిరి, బాలు, విజయ్, మన్యం, వెంకటమ్మ, పెబ్బేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భగవంతు , గంధంరాములు, గంగన్న, బక్కన్న, రాజు కొత్తకోట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, బాలరాజు, మహేష్ ,మద్దిలేటి జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలను కార్మికులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం - ఏబివిపి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని,అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలను బంద్ చేయాలని ఏబివిపి పిలుపునివ్వగా, పాఠశాలల్లో బంద్ విజయవంతం అయిందని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ శశి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యాకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు,యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని అన్నారు. పుస్తకాలు అమ్ముతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని, నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా మెగా డిఎస్సీ ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద మధ్య తరగతి విద్యార్థులకు కేటాయించాలని అన్నారు. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయల కొరత లేకుండా అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఖాళీగా ఉన్నటువంటి డిఇఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దామ సునీల్, నగర కార్యదర్శి జగదీష్, శ్రీకాంత్, దుర్గ దాస్, ఓంకార్, సిర్ప నితిన్, కార్తిక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు లేకపాయే...పత్తి పాడైపాయే

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



అక్షర విజేత గజ్వేల్:
అన్ని పంటల కంటే పత్తి పెడితే దిగుబడులు పోను ఎంతొకొంత మిగుతాయనే ఆశతో వర్షాలు పడకపోతాయ అని దుక్కిదున్ని పొసిలో విత్తనాలేస్తే తిరా ఎసినాక వర్షాలు రాక ఆకాశం వైపు చూస్తూ రైతు అవేదన చెందుతున్న పరిస్థితి ఉన్నది. జిల్లాలో 1.80 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేసి విత్తనాలు నాటితే ఇప్పటి వరకు 100 మి.మీ కు పైగా వర్షం పడాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 54 మి.మీ మాత్రమే వర్షం నమోదయిన పరిస్థితి ఉన్నది. దినిని బట్టి సగం కాలం మాత్రమే అయినది వర్షాలు పడుతయనే అశతో ఎసిన విత్తనాలు సరిగ మొలువక పత్తి మెలకదశలొనే రైతు అవేదన కావల్సిన పరిస్థితి వచ్చినది. రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు ఇస్తే కొంతమెరకైన రైతులు నష్టపోయే పరిస్థితి ఉండది.ఒక వైపు వ్యవసాయ అదికారులు నిండుపదనలొ విత్తనాలు నాటలంటున్నారు. కాని క్షేత్ర స్థాయిలో వీరు చెప్పె సూచనలు రైతుల దరిచేరనందున ఇప్పుడు రైతులు దాదాపు ఎకరానికి ఇప్పటి వరకు రెండు ప్యాకెట్ల పత్తి విత్తనాలు 1700 రూపాయలు, పత్తి పెట్టడానికి రెండు కూళ్ళు 800 రూపాయలు దున్నకానికి 5000 రూపాయలు ఇప్పటికి రైతు 7500 రూపాయల నష్టం తో ఈ ఆర్థిక సంవత్సరంలో ముందుకు వెలుతున్న పరిస్థితి ఉన్నది.


## ప్రభుత్వం నిషేధించిన 2 లక్షల 5వేల విలువగల గుట్కాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పట్టణం సుభాష్ రోడ్ సిఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ షాపులో ఇరుకుల చంద్రశేఖర్ తండ్రి లింగమూర్తి, వయస్సు 52 సంవత్సరాలు అతను తన షాపులో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, అమ్ముచున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో ప్యాకెట్లు విలువ 2,05,000/- వేల రూపాయల విలువ గలవి పట్టుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.





## కాట్రపల్లి లో డయేరియాతో చిన్నారి మృత్యువాత

### కాట్రపల్లి చేరుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి

### హిమాలయ ఎల్ ఐ వి డాట్ 52 ఆయుర్వేదిక్ సిరప్తో అస్వస్థత కు గురియిన కి చిన్నారి వెళ్ళినట్లు డి ఎం అండ్ హెచ్ ఓ నిర్ధారణ





అక్షరవిజేత కెవిబిపురం
డయేరియాతో చిన్నారి మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కాట్రపల్లి ( దళితవాడలో) బుధవారం సంభవించింది. సమాచారం అందుకున్న సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం కాట్రపల్లి గ్రామం చేరుకున్నారు అదేవిధంగా డి ఎమ్ అండ్ హెచ్ ఓ శ్రీహరి మరియు వైద్య బృందం కాట్రపల్లి చేరుకున్నారు మృత్యువాత పడ్డ దుష్యంత్ కామాక్షమ్మ కుమార్తె దర్శిని (2) సంవత్సరాల చిన్నారిని సందర్శించి నివాళులర్పించారు అనంతరం డయేరియాతో ఉన్నప్పుడు స్థానికంగా కేవీ బి పురం మండల కేంద్రంలో ఓ ఆర్ఎంపి వైద్యుడు చిన్నారికి హిమాలయ ఎల్ ఐ వి డాట్ 52 100% కలిగిన ఆయుర్వేదిక సిరప్ ఇవ్వడంతోనే చిన్నారి కండిషన్ కి డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి నిర్ధారించారు ఇదే సమాచారాన్ని గ్రామస్తులకు స్థానికంగా ఉన్న శాసనసభ్యులు కోనేటి ఆదిమూలంకు తెలిపారు అనంతరం డయేరియా తో గ్రామంలో ఇప్పటివరకు ఇంచుమించు 50 మంది వరకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుకొని ఉన్నారు ఇంకా కొంతమంది వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చికిత్స పొందుకుంటున్నారు చికిత్స కేంద్రాన్ని సైతం ఎమ్మెల్యే ఆదిమూలం డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి పరిశీలించారు దళితవాడ గ్రామస్తుల సూచన మేరకు మెడికల్ క్యాంపు సచివాలయంలో కాకుండా దళితవాడలోనే ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే ఆదిమూలం అధికారులను ఆదేశించారు వెంటనే మెడికల్ క్యాంపు దళితవాడలోనే ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మృత్యువాత పడ్డ చిన్నారిని ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శిస్తున్న సమయంలో చిన్నారి తల్లి కామాక్షమ్మ స్పృహ తప్పి పడిపోవడంతో స్పందించిన డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి వెంటనే స్పందించి చికిత్స అందించారు ఈ సందర్భంగా మృత్యువాత పడ్డ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆదిమూలం ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా పంచాయతీ శాఖ అధికారులు గ్రామంలో ఉండి పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో రెడ్డయ్యను ఆదేశించారు ఎమ్మెల్యే వెంట మండల పార్టీ కన్వీనర్ రామాంజుల నాయుడు జిల్లా అధ్యక్షులు (రైతు విభాగం) కనపర్తి గోపీనాథ్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి మునస్వామి యాదవ్ తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గ యువత అధ్యక్షులు లక్ష్మీపతి రాజు తిరుపతి జిల్లా పాల ఏకిరి సాధికారిక కన్వీనర్ వెంకట కృష్ణయ్య సత్యవేడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## మైలారం బీజేపీ నాయకున్ని పరమార్శించిన యెండల లక్ష్మీ నారాయణ



అక్షర విజేత నస్రుల్లాబాద్
నసురుల్లబాద్ మండల మైలారం గ్రామములో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల రామన్న మార్తు మూర్తి మేకల గంగవ్వ కాలం చేయడం జరిగిందని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి గౌ శ్రీ,, యెండల లక్ష్మీ నారాయణ గారు పరమార్చించారు ,,వీరి వెంట బాన్సువాడ కన్వీనర్ జీ. శ్రీనివాస్ గారు,, పైడి లక్ష్మీ నారాయణ గారు..అధికార ప్రతినిధి చందూరి హనుమాండ్లు.. వడ్ల సతీష్.. మండల అధ్యక్షులు సున్నం సాయిలు. పెర్క రాములు.పవన్ ,సలే రాజు,,హరి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు పకడ్బందీగా అమలు చేయాలి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
బుధవారం మధ్యాహ్నం ఐ .డి ఓ సి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఒ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఉపాధిహామీ, స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మల్టి వర్కర్ ల హాజరు రిజిస్టరు, మురికి కాలువల నిర్వహణ రిజిస్టర్, తాగు నీటి ట్యాంక్ ల శుభ్రం చేసే రిజిస్టర్ (3) రిజిస్టర్లు తప్పకుండా ఉండాలని సూచించారు . ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దోమలను నివారించి పారిశుధ్య కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి అయినట్లు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.
స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎవరికైనా మరుగుదొడ్లు అవసరం ఉంటే లబ్ధిదారులను గుర్తించి పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు.
ఉపాధిహామీ కింద చేప చెరువులు, నీటి కుంటకు ఏర్పాటుకు రైతులను అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న చోట కుంటలు పూర్తి చేయించాలని సూచించారు.
హరిత హారంఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్ లు ఎన్ని ఉన్నాయి, 10 శాతం ల్యాండ్ ఎంత వారి పూర్తి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. లేఅవుట్ లలోని 10 శాతం భూమిలో పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు పెట్టాలని సూచించారు. అన్ని చోట్లా 6 అడుగుల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గన్ వార్ జెడ్పి సీఈవో యాదయ్య డిఆర్డిఏ పిడి ఉమాదేవి డిపిఓ కే. రమణ మూర్తి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు , ఎంపీఒ, లుతదితరులు పాల్గొన్నారు

## పౌర సమాజం కోసం మత్తు పదార్థాలను నిషేధించండి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : పౌర సమాజం కోసం మత్తు పదార్థాలను నిషేధించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తూకారం రాథోడ్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మత్తు పదార్థాలు, అక్రమ రవాణా నిషేధ దినోత్సవంను స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం సీతారాంనగర్ నందు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలోమత్తు పదార్థాలను నిషేధించి మానవ అక్రమ రవాణాన్ని అరికట్టండి, పాన్ పరాగ్ గుట్కా మానండి ఆరోగ్యాన్ని కాపాడండి, సే నోటు డ్రగ్స్ అనే నినాదాలతో అవగాహన ర్యాలీని నిర్వహించి అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చక్కని ఆరోగ్య అలవాట్లు అలవర్చుకొని మత్తుపదార్థాలు డ్రగ్స్ లాంటి విషయాలకు పోకుండా ముఖ్యంగా పాన్ పరాగ్, గుట్కా, కళ్ళు, సారాయి, హీరాయిన్, టొబాకో, ధూమపానం, ఆల్కహాలు ఇలాంటివి వాడకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాలను వాడడం వల్ల గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్, మధుమేహం ,నరాల జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్, మానసిక వ్యాధులు లాంటివి సంభవించి జీవితమే నాశనమవుతుందని తద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారి కుటుంబం నవ్వుల పాలై అప్పుల పాలు అవ్వడం వల్ల యువత బంగారు భవిష్యత్తును కోల్పోవడంతో వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకున్న వాళ్ళు అవుతున్నారని అన్నారు. ఇంకా చిన్న పిల్లలు, మహిళల అక్రమ రవాణా ద్వారా వెట్టిచాకిరి, బానిసత్వం, వ్యభిచారం లాంటి కూపాల్లోకి నెట్టడంతో మహిళల సంఖ్య నానాటికి తగ్గిపోయి వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేస్తున్న ముఠాలపై ప్రభుత్వం వివిధ చట్టాల ద్వారా కఠిన చర్యలు తీసుకొని మత్తు పదార్థాలు లేని, మానవ, మహిళల, చిన్నపిల్లల అక్రమ రవాణా జరగని జిల్లాగా, రాష్ట్రంగా, దేశంగా రూపొందాలని అన్నారు. నగరంలోని నాల్కల్ రోడ్డులో గల ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆనంద నిలయంలో, ధర్మారం బి నందుగల మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల నందు అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిహెచ్ఎన్ఓ స్వామి సులోచన, హెచ్ఈఓ నాగరాజు, హాస్టల్ వార్డెన్లు రాములు, రేఖ, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలి





అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా చేపట్టిన 172 పాఠశాలలలో పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. పెయింటింగ్ మాత్రమే పెండింగ్ లో ఉన్న పాఠశాలలకు త్వరగా పెయింటింగ్ వేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. బాలికల మరుగుదొడ్లు అందుబాటులో లేని పాఠశాలలు, వసతి గృహాలను మరియు అంగన్వాడి కేంద్రాలను గుర్తించి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందించాలని, గుర్తించిన సామ్, మామ్ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ రెగ్యులర్గా సమీక్షిస్తూ మూడు నెలల్లో సాధారణ స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రైవేటు భవనాల్లో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను తరలించేందుకు అవసరమైన ప్రభుత్వ భవనాలను గుర్తించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని వాటిలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దుబ్బాక సిహెచ్ లో డాక్టర్ల నియామకానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఆస్పత్రులలో శానిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. దుబ్బాక పట్టణంలో నిర్మాణం పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న 2 బిహెచ్కె ఇండ్ల పంపిణీకి సిద్ధం చేయాలని, ఇండ్లను కేటాయించి ఇంకా సర్టిఫికెట్ ఇవ్వని వారికి వెంటనే ఇచ్చే ఏర్పాటు చేయాలని, ఎలిజిబుల్ లేకుండా ఇండ్లలో ఉండే వారిని గుర్తించాలని, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వర్షాకాలంలో కలుషితం కాకుండా మిషన్ భగీరథ త్రాగునీరుని ఇంటింటికి సక్రమంగా సరఫరా చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలో బెల్ట్ షాపులను కంట్రోల్ చేయాలని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాలను కవర్ చేస్తూ ఆర్టీసీ బస్సులను నడపాలని అదే విధంగా గతంలో లాగా నియోజకవర్గం నుండి ఇతర ప్రాంతాలకు ఉన్న బస్సులను పునరుద్ధరించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా వంగిన విద్యుత్ స్తంభాలను సరి చేయాలని, కొత్త విద్యుత్ స్తంభాలను వేయాలని, మండలాల వారిగా విద్యుత్ సమస్యలను గుర్తించి వివరాలను అందజేయాలని, వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు వెళ్లి ఏ పంటలు వేస్తే అధికంగా రాబడి వస్తుందో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి మరియు శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం రోజు రివ్యూ లో చర్చించిన అంశాల ఎజెండా ప్రకారం రాబోవు రోజులలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజా సంక్షేమ లక్ష్యంగా ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు రావాలని, వెనకబడిన ఈ దుబ్బాక నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం అందరూ సహకరించాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలి

## షామీర్పేట్ అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షణ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



అక్షరవిజేత,జనగామ ప్రతినిధి:
నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ రిజ్వాన్ భాష పేర్కొన్నారు.బుధవారం జనగామ జిల్లా కేంద్ర సమీపంలోని శామీర్పేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ, ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలని అన్నారు. కేంద్రంలోని బలహీనంగా ఉన్న పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి, ప్రతి వారం చిన్నారుల బరువు కొలతలను ఎంతో జాగ్రత్తగా సరైన విధంగా నిర్వహించాలని, ఆ వివరాలను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా సీడీపీఓలు, సూపర్వైజర్ లు ఈ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని, అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలతలు వంద శాతం ఉండే విధంగా చూడాలని సూచించారు.అదే విధంగా బలహీనంగా ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడి, వారికి తగిన సూచనలు చేశారు. కేంద్రంలో అందించే ఆహారంతో పాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య లక్ష్మీ తల్లులకు సూచించారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు ఆశాలు, అంగన్వాడీలు బలమైన ఆహారాన్ని అందించి, తగిన విధంగా వారిని ఆసుపత్రిలో చూపించాలని తెలిపారు.ఈ పర్యవేక్షణలో ఆయన వెంట డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓ రమాదేవి, అంగన్వాడీ టీచర్ స్వరూప, మరియు సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన.జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.





అక్షర విజేత ధరూర్ జూన్ 26/జోగులాంబ గద్వాల జిల్లా క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా టోర్నమెంట్ లు నిర్వహించడం మంచి పరిణామానికి వేదికగా భావించి, గెలుపు ఓటమి సహజంగా తీసుకుని క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఆడాలని జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కోరారు...గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో సవారమ్మ గ్రామ దేవతల నెల పూజలు సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి,క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు... అనంతరం సరితమ్మ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించి తనదైన శైలిలో ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సరితమ్మ సూచించారు....
కార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ బాబు,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్,చిన్నపాడు ఆంజనేయులు,ధరూర్ కుర్వ శ్రీనివాసులు,చింతరేవుల సురేష్,గ్రామ నాయకులు మౌలాలీ,రవి,గిరి,మిన్నాలన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ మరియు పుస్తకాలు అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



అక్షర విజేత ఆర్సి జూకల్ నియోజకవర్గం
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలంలో విద్యార్థినిలకు యూనిఫామ్ మరియు పుస్తకాలు పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే కి విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే అన్నారువిద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పుస్తకాలు యూనిఫామ్ మరియు భోజన సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారువిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారుచదువుతో పాటు ఆట పాటల్లో కూడా ముందుకు రావాలని జుక్కల్ ఎమ్మెల్యే అన్నారు మార్కులు సాధించడమే లక్ష్యంగా చదువులు కొనసాగించవద్దని, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యత పెంపొందించుకోవాలని అన్నారువిద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తుంటారు కాబట్టి మంచి వ్యవహారిక శైలినిఅలవర్చుకోవాలని, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్ష అధ్యక్షుడు మల్లికార్జున్ మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్ స్కూల్ ఉపాధ్యాయురాలు పిల్లలు విద్యార్థులు పాల్గొన్నారు

## మోటార్ సైకిళ్ళు దొంగలించిన నేరస్థున్ని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
19 మోటార్ సైకిల్ రికవరీ నేరస్తుని వివరాలు కుమ్మరి సాయికుమార్ తండ్రి శ్రీనివాస్, వయస్సు 26 సంవత్సరంలు, గ్రామం ధర్మారం మండలం మక్లూర్ జిల్లా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేసు వివరాలు తెలియపరుస్తూ తేదీ: మూడో నెల 26 తారీకు నాడు వితకాల రవికుమార్ గణేష్ నగర్ సిద్దిపేట పట్టణం అతను తన యొక్క మోటార్ నెంబర్.ఏ పి 23జి-2455 కల దానిని తన ఇంటి ముందు నుండి ఉదయం 6 గంటలకు పార్కు చేసి 9 గంటలకు బయటకు వచ్చి చూడగా మోటార్ సైకిల్ కనబడలేదు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన మోటార్ సైకిల్ దొంగలించుకుని పోయినారని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.పోలీస్ కమిషనర్ దొంగతనాల కేసులను ఎలాగైనా ఛేదించాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు,మరియు సిబ్బంది యాదగిరి, కిషన్, కనకరాజు, భూమలింగం, యాదగిరి, లతో ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దొంగతనాల కేసులను ప్రతిరోజు పర్యవేక్షించాలని అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీ మధు, లను సూచించారు. వారి యొక్క పర్యవేక్షణలో ప్రత్యేక టీమ్స్ పై నిందితున్ని ఈరోజు పాత బస్టాండ్ చౌరస్తా సమీపంలో అనుమానాస్పద పరిస్థితులలో కనిపించిన అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది.పై నేరస్తుని నేర ప్రవృత్తి 2020 సం లో నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 దొంగతనం కేసులలో పోలీస్ వారు అరెస్ట్ చేసి జైలుకి పంపినారు. జైలు నుండి వచ్చిన తరువాత తన దొంగ ప్రవృత్తి ని కొనసాగిస్తూ సుల్తాన్ బజార్, పెట్ బషీర్ బాగ్, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి చెంచల్గూడ, నిజామాబాదు, చెర్లపల్లి జైలులలో శిక్ష అనుభవించాడు. 2022 సంలో జైలు నుండి విడుదల అయిన తరువాత మళ్ళి వివిధ పోలీస్ స్టేషన్ పరిధి లో దొంగతనాలు చేస్తూ అట్టి వాహనాలను తన ఇంటి వద్ద దాచినానని తెలిపినాడు. తేది మూడో నెల 24 తారీకు రోజున ఉదయం సిద్దిపేట గణేష్ నగర్ లో తిరుగుతుండగా ఒక ఇంటి పార్క్ చేసిన బైక్ ను దొంగతనం చేసి తన ఇంటి వద్ద దాచినాడు. బుధవారం రోజు అట్టి బైక్ ను అమ్మడానికి సిద్దిపేట మీదుగా వెళ్తుండగా పోలీస్ వారు అరెస్ట్ చేసి అతని నుండి చోరి కి గురైన (19) ద్విచక్ర వాహనాలు మరియు 45 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.2022జూలై నుంచి జూన్2024 మధ్య కాలంలో పై నేరస్తుడు చేసిన మోటార్ సైకిల్ ల దొంగతనాల వివరాలు హైదరాబాద్ సిటీ పరిధిలో 4 మోటర్ సైకిల్లు,
కరీంనగర్ జిల్లా పరిధిలో 3 మోటార్ సైకిల్,నిజామాబాద్ జిల్లా పరిధిలో 6 మోటార్ సైకిళ్ళు, జగిత్యాల జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,మెదక్ జిల్లాలో 1 మోటార్ సైకిల్, నిర్మల్ జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,సిరిసిల్ల జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్,సూర్యాపేట జిల్లా పరిధిలో 1 మోటార్ సైకిల్, సిద్దిపేట పట్టణంలో 1 మోటార్ సైకిల్,మొత్తం 19 మోటార్ సైకిళ్ళు దొంగలించుకొని పోయినాడు పల్సర్ మోటార్ సైకిల్ -4రాయల్ ఎన్ఫీల్డ్ -3యమ కెటిఎమ్ 9హొండా యాక్టివా -1 హీరో హొండా -2 మోటార్ సైకిల్లు దొంగతనం చేసిన నేరస్తుని చాకచక్యంగా పట్టుకొని 19 మోటార్ సైకిల్ రికవరీ చేసినందుకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు సిసిఎస్ సిబ్బంది యాదగిరి, కిషన్, సిద్దిపేట వన్ టౌన్ సిబ్బంది కనకరాజు, భూమలింగం, యాదగిరి, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ లను అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.ప్రెస్ మీట్ లో అడిషనల్ డీసీపీ యస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 చౌక ధర దుకాణాల డీలర్ల నియామకం కు నోటిఫికేషన్ జారీ

## తాండూరు డివిజన్ యం. శ్రీనివాసరావు, ఆర్డీఓ



అక్షర విజేత, తాండూరు
తాండూరు నియోజకవర్గంలోని 18 చౌక ధర దుకాణం రేషన్ డీలర్ల నోటిఫికేషన్ నేడు జారీ చేయడమైనది. ఓ ప్రకటనలో బుధవారం ఆర్డీఓ శ్రీనివాసరావు తెలిపారు.
బషీరాబాద్ - 1
పెద్దేముల్ - 3
తాండూరు - 7
యాలాల్ - 7
నియోజకవర్గ%శీ% మొత్తం 18 చౌకధర దుకాణం డీలర్ల నియామకం కై దుకాణాల వారీగా రిజర్వేషన్ వివరాలు పేర్కొనబడినవి.
అభ్యర్థులు నిరుద్యోగులు అయి ఉండాలి.ఆయా గ్రామాలకు చెందినవారై ఉండాలి
పదవ తరగతి పాస్ అయి ఉండాలి.
అభ్యర్థుల వయస్సు18 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి
వ్రాత పరీక్ష ఇంటర్వ్యూ తేదీలు త్వరలో తెలియజేయబడును.
దరఖాస్తుకు చివరి తేదీ: 03.07.2024
ఆర్డీవో కార్యాలయం, తాండూర్ యందు పని దినాలలో ఉదయం10.30 నుండి సాయంత్రం 5.30 దరఖాస్తు చేసుకోగలరు.

## వరి పొలాలో నాటు వేస్తున్న వలస కూలీలు... పొట్టకూటి కోసం ఎంత దూరం నుంచి వస్తున్నారంటే..?

**మన పల్లెలలో బతుకు దేరువు.. చేతినిండా వ్యవసాయ పనులు.**
**బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ నుంచి రాక.**
**కామారెడ్డి జిల్లాకు సుమారు 30 వేల మంది.**
**ఈసారి మహిళల కూలీలు సైతం..**
**సూర్యోదయానికి ముందే పంట క్షేత్రంలోనికి...**
**.సజావుగా సాగుతున్న వరి నాట్లు.**



అక్షర విజేత నసురుల్లాబాద్
పొట్ట కోటి కోసం వందల దూరాన్ని దాటి వస్తున్నారు ఎందరో కూలీలు. ఒకప్పుడు రైతులే ఇప్పుడు కూలీగా మారే పరిస్థితి ఉంది.. ఇంతకీ వారు ఎక్కడికి వస్తున్నారు.. పశ్చిమబెంగాల్ ఉత్తర ప్రదేశ్ బీహార్ తెలంగాణ జిల్లాల వారీగా గ్రామాలతో ప్రాంతాలలో 100 సంఖ్యలో వలస కూలీలు దర్శనమిస్తున్నారు . కెనాల్ రావడంతో పాటు చెరువులు నిండుగా నీరు ఉండడంతో తమ పొలాలలో వరి నాట్లు వేసినందుకు రైతులు వలస కూలీల పైన ఆధారపడుతున్నారు . స్థానికంగా కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు బయట రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలు తీసుకుని వస్తున్నారు . వరి నాట్లు ప్రస్తుతం రూపొందుకున్నాయి . బోర్ లో నీరు పుష్కలంగా ఉండడంతో రైతులు వరి పంట వెయ్యటానికి మొగ్గ చూపుతున్నారు . ఈ నేపథ్యంలో కొంత కూలీలు కొత్త ఏర్పడుతుందని రైతులు చెప్తున్నారు . ఇతర రాష్ట్రాల నుండి పురుషులు కూడా పరి నాటు వేస్తున్నారు . రైతులు తెలుపుతున్నారు. ఆడవాళ్ళ కంటే మగవాళ్ళ స్పీడుగా వరి నాటు వేస్తున్నారని రైతులు చెప్తున్నారు. ఎకరానికి 4000 చొప్పున గుత్తలు తీసుకొని వరి నాట్లు వేస్తున్నారు. పొద్దు పోయేదాకా పనిచేస్తామని బెంగాలీ కూలీలు చెప్తున్నారు.తెలంగాణలో యూపీ కూలీలు బెంగాలీ కూలీలు వరి నాట్లు ఎక్కువగా వేస్తున్నారు. అని రైతులు అన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం జూన్ 27,2024
హైదరాబాద్

## చిరుతను తప్పించబోయి బోల్తా పడిన కారు
## -భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మోపాల్ మండలం ఎల్లమ్మకుంట అడవి ప్రాంతంలో ప్రయాణిస్తున్న కారుకు చిరుత అడ్డు రావడంతో, దానిని తప్పించే ప్రయత్నంలో కారు బోల్తాపడిన ఘటన వారి కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. భార్య లలిత (30) మృతి చెందగా భర్తకు మాలోత్ ప్రభాకర్ కు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి కామారెడ్డి జిల్లా గాంధారి మండలం యాచారం గ్రామానికి చెందిన మాలోత్ ప్రభాకర్ అతని భార్య లలిత లు మోపాల్ మండలంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో గాంధారి మండలం యాచారం గ్రామానికి కారులో వెళ్లే క్రమంలో నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం ఎల్లమ్మకుంట శివారులో రాత్రి చిరుతను తప్పించబోయి కారు బోల్తా పడింది. గాయపడిన ప్రభాకర్ ను జిల్లా ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం ఘటన స్థలాన్ని మోపాల్ పోలీసులు సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## విద్యార్థులు మారక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కావద్దు.
## మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత,



అక్షర విజేత / పెంట్లవెల్లి
పెంట్లవెల్లి మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెంట్లవెల్లి మండలం కేంద్రంలో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై రమణ గౌడ్ మాట్లాడుతూ, యువత మత్తుమందుకు బానిసలు కాకుండా, ఒక లక్ష్యంతో ముందుకు సాగితే అనుకున్నది సాధించవచ్చు అని గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు,గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ రాజన్ గౌడ్. విష్ణు.మహేష్,రాజశేఖర్.మూర్తి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## 79 మంది కానిస్టేబుళ్లు బదిలీ

అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లను 79 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ దళిత నేత శరత్ కుమార్



అక్షర విజేత కెవిబిపురం
తిరుపతి జిల్లా కేవీబీ పురం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో బుధవారం కేవీ బి పురం మండలం కలతూరు గ్రామ దళిత వైసిపి నేత వి శరత్ కుమార్ బుధవారం టిడిపిలో చేరారు

## మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీలలో పర్యటించి పారిశుద్యాన్ని పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది హాజరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మునిసిపల్ కమీషనర్లకు ఆదేశించారు. కాలువల్లో నీరు ఎక్కడా నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. వనపర్తి పురపాలిక పరిధిలో గాంధీచౌక్ ప్రాంతంలో ఉన్న ప్రధాన మురుగు కాలువ, కొత్తకోట పురపాలిక పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరచే సమయంలో గ్లౌస్, బూట్లు ధరించాలని చెప్పారు. పురాల్లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వనపర్తిలోని పాత యూకో బ్యాంకు దగ్గర కొనసాగుతున్న బీటీ రోడ్డు విస్తరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారులపై మలుపుల దగ్గర సేఫ్టీ లైన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. నర్సరీల పరిశీలనలో వనపర్తిలోని శ్రీనివాసపురంలో ఉన్న నర్సరీని, కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీలలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మునిసిపల్ ఏఈలకు సూచించారు. లే అవుట్లు, పార్కులు, వాకింగ్ వేలు సహా టౌన్ లో మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వేగంగా పూర్తి చేయాలన్నారు. కొత్తకోట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణ చివరి దశలో ఉన్న యూత్ భవనాన్ని పరిశీలించి వారం రోజుల్లో మిగతా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్పీ సీఈఓ యాదయ్య, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత

**డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం**

**మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువకులు దూరం ఉండాలి**

**ఎస్ఐ రాజశేఖర్**




అక్షరవిజేత,చారకొండ: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా చారకొండ మండల కేంద్రంలో బుధవారం పోలీస్ స్టేషన్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలను నిర్మూలన కొరకు విద్యార్థులకు, యువకులకు ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్ర్యాలకు డ్రగ్స్ వలన ప్రత్యేకంగా యువత,విద్యార్థులు బానిసై వారి విలువైన జీవితం పాడు చేసుకుంటురని,కనుక విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ లాంటి సూచనలు,తల్లిదండ్రులు వారి పిల్లలకు పిల్లలకు క్రమశిక్షణ చెడు దారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయసులోనే డ్రగ్స్ మాయలో పడి వారి విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని,పిల్లలను చిన్న వయసులోనే తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని,పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు ఒక నిఘా వేసి,క్రమశిక్షణ మార్గలో వెళ్లే విధంగా చూసుకుంటే పిల్లలు డ్రగ్స్ కు దూరంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువత దూరం ఉండాలని, గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉండి డ్రగ్స్ మహమ్మారి పరిమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మి కింది బాలరాం గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్,బిఆర్ఎస్ నాయకులు గజ్జె యాదయ్య గౌడ్, నాయకులుఆనంద్,కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్,నరసింహారెడ్డి,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మి కింది బాలరాం గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్,బిఆర్ఎస్ నాయకులు గజ్జె యాదయ్య గౌడ్, నాయకులుఆనంద్, కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్,నరసింహారెడ్డి,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
## కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత. రామయంపేట
కాంగ్రెస్ పార్టీ ద్వారానే రైతులకు న్యాయం జరుగుతుందని, రైతుల రుణమాఫీ పై సవాల్ విసిరిన మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆగస్టు 15 లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటూ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గత వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో లక్ష రూపాయల రుణమాఫీ జరిగిందని మరోసారి రేవంత్ రెడ్డి హాయంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు. రుణమాఫీ చేసిన వెంటనే మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకిస్వామి, సుంకోజు దామోదర్ తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు.
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్, జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఆ ఒక్కసారి కూడా సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు. యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు . జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు. అందుకే యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తప్ప ఎప్పటికీ మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని సూచించారు.
జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ, ఇతర జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,